ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త

శనివారం 10, డిసెంబర్ 2022 16 పేజీలు

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం


16లో...




2 లో..

### కొత్త క్వార్టర్ల నిర్మాణానికి సింగరేణి బోర్డు

# ఆమోదం

- రూ.354 కోట్ల వ్యయంతో మరో 643 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి సింగరేణి బోర్డు ఆమోదం
- మరో 18 నెలల్లో నిర్మాణం పూర్తి
- సిఎం ఆదేశాలతో దశలవారీగా నిర్మిస్తున్న సింగరేణి
- 2018 నుంచి ఇప్పటి వరకు 1853 కొత్త క్వార్టర్ల నిర్మించినట్లు సింగరేణి సిఅండ్ఎండి వెల్లడి

సింగరేణి, ప్రభాతవార్త.

సింగరేణి ఉద్యోగులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్రూం క్వార్టర్ల నిర్మాణంలో భాగంగా రెండవ దశలో రూ.354 కోట్ల రూపాయల వ్యయంతో 643 కొత్త క్వార్టర్లను నిర్మించేందుకు సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదం జరిగింది. మరో 18 నెలల్లో వీటి నిర్మాణం పూర్తి చేస్తామని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణీయుల ఆత్మీయ సమ్మేళనంలో సిఎం కెసిఆర్ సింగరేణి వ్యాప్తంగా పాత క్వార్టర్ల స్థానంలో కొత్తవి, సౌకర్యవంతమైన క్వార్టర్లను సింగరేణి సంస్థ నిర్మించి ఇస్తుందని కార్మికులకు హామీ ఇచ్చారని, ఈ మేరకు ఇప్పటికే



### జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో

# మెగా జాబ్‌మేళా

- ఉపాధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు
- యువతను సన్మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో...
- జనవరి 7న కొత్తగూడెంలో మెగా జాబ్‌మేళా...
- జీఎస్ఆర్ ట్రస్టు అధినేత, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ యువతకు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న మెగా జాబ్‌మేళా వరంలా మారనుంది. మారుమూల ప్రాంతాల నుంచి యువత దూర ప్రాంతాలకు, హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లి ఇంటర్వ్యూల్లో పాల్గొని ఉద్యోగం సాధించే అవకాశాలు చాలా తక్కువ. అందులోనే ఏజెన్సీ వాసులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయ పడుతుంటారు. అలాంటి వారి కోసం హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీఎస్ఆర్ ట్రస్టు ను ఏర్పాటు చేసి ఏడాది కాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ఏజెన్సీ వాసులకు మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు తాజాగా


2లో...

జాబ్ మేళాలు ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఏజెన్సీ నిరుపేద కుటుంబాల్లోని వారు డబ్బులు ఖర్చు చేసి వెళ్లలేని దయనీయ స్థితి వారిది. ఆ స్థితిని గమనించిన హెల్త్ డైరెక్టర్ తన సొంత జిల్లాలో ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూసుమంచి ఏఎస్ఐ మృతి


2లో...

# ప్రజల అభీష్టం మేరకే నిర్ణయం

2 లో..

- మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



### ఆక్రమణల తొలగింపు..

# ఖర్చు అక్రమమే ?

- డిపిఓనే ధృవీకరించారంటున్న ఈఓ హరికృష్ణ
- రూ. 5.22 లక్షల రికవరీ ఇప్పుడు సాధ్యమేనా
- పంచాయతీ నిధులతో ఆర్అండ్‌బి పనులు
- వర్క్ ఎవరికి నామినేట్ చేశారో గందరగోళం
- అశ్వారావుపేట జిపి కి కొత్త చిక్కులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఓ మంచి పని చేయబోతే అది ఒక్కోసారి తాడేపామైకరుస్తుందన్న సామెత అవుతుంది. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీని ఇప్పుడీ దురదృష్టమే వెంటాడుతున్నది. ఏవిధమైన దురుద్దేశాలు లేకున్నా.., తగిన నిబంధనలను పాటించే విషయంలో పడిన తప్పటడుగులు ఇప్పుడు యంత్రాంగం మెడకు చుట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈమధ్యన పట్టణంలోని భద్రాచలం ప్రధాన రహ దారికి ఇరువైపులా పేరుకుపోయిన ఆక్రమణలు, అలానే మట్టిదిబ్బల, తొలగింపు



2లో...

## కొత్త క్వార్టర్ల నిర్మాణానికి సింగరేణి బోర్డు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి..)

సింగరేణి సంస్థ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆర్జీ 3 ఏరియా, సత్తుపల్లి ప్రాంతాల్లో 1853 క్వార్టర్లను నిర్మించిందని, రెండో దశలో ఇప్పుడు మరో 643 క్వార్టర్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సింగరేణిలో 43వ వేల మంది ఉద్యోగులు పని చేస్తుండగా, 49,919 క్వార్టర్లు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తగా గనులు విస్తరిస్తున్న ప్రాంతాల్లోనూ, కాలం చెల్లిన క్వార్టర్ల స్థానంలో ఆధునిక డబుల్ బెడ్ రూం క్వార్టర్లను నిర్మిస్తున్నామని అన్నారు. కార్పొరేట్ ఏరియాలో (కొత్తగూడెం) 209, కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రాంతంలో 353చ సత్తుపల్లి ప్రాంతంలో 81 క్వార్టర్లను నిర్మిస్తున్న ప్రకటించారు.

**సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా సింగరేణి...:**

కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తూ దేశంలో ఎక్కడా లేని అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి సూచన మేరకు కార్మికులకు ఉచిత కరెర్, సొంతింటి నిర్మాణానికి 10లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత వైద్యం, కార్మికుల పిల్లల ఉన్నత చదవులకు, ఫీజు రియంబర్స్ మెంట్, 10 రేట్లు పెంచి చెల్లిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్, ప్రతి యేటా లాభాల్లో వాటా వంటి అనేక పథకాలు ఇక్కడ అమలు జరుగుతున్నాయని సిఅండ్ఎండి పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మిక సంఘాలు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా ఈ యేడాది 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఈ దిశగా ఉద్యోగులందరూ కృషి చేయాలని, తద్వారా చరిత్రలోనే అత్యధిక లాభాలు, సంక్షేమం అందుకోవచ్చని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూసుమంచి ఏ ఎస్ఐ సుధాకర్ మృతి

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో కూసుమంచి ఏఎస్సైఐ సుధాకర్ మృతి చెందిన ఘటన శుక్రవారం నగరంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ దగ్గర చోటు చేసుకుంది. కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొని ఏఎస్ఐ సుధాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. గత ఏడాదిగా సుధాకర్ కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతికి పోలీస్ ఉన్నతాధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## రామప్పను సందర్శించిన కాలిపోర్నియా దేశస్తుడు

వెంకటాపూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:



ప్రపంచ ప్రసిద్ది చెందిన రామప్ప దేవాలయాన్ని కాలిపోర్నియా దేశస్తుడు జాష్ శుక్రవారం సందర్శించుకున్నారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన ఆయన రాలింగేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం గౌడ్ గోర ంట్ల విజయ్ కుమార్‌ను ఆలయం చరత్రి, శిల్ప కళాసంపద గురించి వివరించారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

(మొదటి పేజీ తరువాయి..)

ఉపాధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుర్తించిన ఆయన ఏజెన్సీ ప్రాంత యువత చెడుమార్గాలను ఎంచుకోకుండా ఉండేందుకు ఆయన విరివిగా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారు. పెద్దపెద్ద పట్టణాలు, నగరాల్లో పేరుపొందిన కంపెనీలను ఆహ్వానించి వారి సహకారంతో జాబ్‌మేళాలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో రెండవసారి అదే తరహాలో పెద్ద ఎత్తున మెగా జాబ్‌మేళా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రచారం కూడా చేస్తున్నారు.

జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కేవలం హెల్త్ క్యాంపులు, జాబ్ మేళాలు నిర్వహించడమే కాకుండా నిరుపేదలకు ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా, వారు మోయలేనంత భారం వారిపై పడినా, లక్షలు వెచ్చించి వైద్యం చేయించుకోలేని కుటుంబాలు ట్రస్టును ఆశ్రయిస్తున్నారు. ట్రస్టు ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యంతో పాటు శస్త్రచికిత్సలు అవసరం ఉన్న వారికి పూర్తి ఖర్చులు ట్రస్టు భరించి నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తున్నారు. జీఎస్ఆర్ ట్రస్టు వద్దకు వెళ్లి సాయం కావాలని కోరిన వారికి కాదనకుండా వైద్య సహాయం అందించడంలో జీఎస్ఆర్ ట్రస్టు ముందువరుసలో నిలుస్తోంది. ట్రస్టును ప్రారంభించిన అనతి కాలంలోనే జిల్లా వాసుల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు.

**- యువతను సన్మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో...**

ఏజెన్సీ ప్రాంతంలో యువత పదవ తరగతి వరకు చదువుకొని ఆ తరువాత ఉన్నత చదువులు చదివేందుకు ఇష్టపడరు. ఆర్థిక పరిస్థితులు, కుటుంబ పరిస్థితులను బట్టి యువత పాఠశాల విద్యను అభ్యసించి అక్కడితే ఇంటి పట్టునే ఉండే ఏదో ఒక కూలీనాలి చేసుకొని కుటుంబానికి ఆధారంగా ఉంటున్నారు. అయితే ఉన్నత చదువులు చదువుకున్న వారికే కాకుండా పాఠశాల విద్యను పూర్తి చేసిన వారికి సైతం మంచి మంచి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఈ మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేస్తున్నారు. అసలు ఎలాంటి పని లేకపోవడంతో యువత చెడుమార్గాన్ని ఎంచుకొని మద్యానికి, చెడు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. అయితే ఏజెన్సీ వాసులకు జాబ్‌మేళాగురించి అవగాహన కల్పించడంతో పాటు వారు ఈ జాబ్‌మెళాలో పాల్గొనేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ మెగా జాబ్‌మేళాతో ఏజెన్సీ వాసుల కుటుంబాల్లో కొత్త వెలుగులు విరజిమ్మనున్నాయి.

**- ఉపాధితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు : హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**

ఏజెన్సీలో విద్యా, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో గత ఏడాది నుంచి జీఎస్ఆర్ ట్రస్టును ప్రారంభించి జిల్లా వాసులకు విద్యా, ఆరోగ్య, ఉపాధి పరంగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. జిల్లా వాసులకు జనవరి 7న కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మెగా జాబ్‌మేళా ఉంటుంది. నిరుద్యోగులైన యువతీ యువకులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారు మెరుగైన ఉద్యోగం కోసం, అసలు చదువుకోలేని వారు కూడా పాల్గొని ఉద్యోగాలు పొందేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం. మొత్తం 50కు పైగా కంపెనీలు పాల్గొంటాయి. సుమారు 5 నుంచి 7 వేలకు పైగా ఉద్యోగాలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఫార్మా, ఐటీ, నాన్ ఐటీ అన్ని రకాల ఉద్యోగాలు పొందేందుకు కంపెనీలను ఆహ్వానించాం. ప్రతీఒక్క నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## జిల్లా స్థాయిలో బహుమతి పొందిన పూజిత

### బహుమతి అందించిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :

ఇన్స్ పైర్ పోటీలలో వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినీ చీకుర్తి పూజిత బహుమతి పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు ఎమ్మెల్యే సీతక్క చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. బహుమతి గెలుపొందిన విద్యార్థినినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి. పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు ఖర్చు అక్రమమే ?

కార్యక్ర మాన్ని స్థానిక పంచాయతీ చేపట్టిన సంగతి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈరోడ్‌లోని వ్యాపార సముదాయాలవారి ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ సమస్యలు మితిమీరుతున్న క్రమంలో చేపట్టిన ఈ కార్యక్రమం అందరికీ ఆమోదయోగ్యమే. తీరా అది కాస్తా "అయ్యవారి బొమ్మ వేయబోతే..,అది కోతిపిల్ల" అయినట్లు సమస్యలొచ్చిపడ్డాయి. ఇంతకీ విషయమేమంటే..,ఈ పనుల నిమిత్తం అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పాలకమండలి తీర్మానం చేసి, రూ.10లక్షల గ్రాంటుని ప్రతిపాదించింది. వర్క్ ఎగ్జిక్యూషన్ కోసం పేరెంట్ డిపార్ట్‌మెంట్ అయిన పంచాయతీరాజ్ వారిని అబ్యర్థిస్తే వారు తిరస్కరించారట. దీంతో ఆర్అండ్‌బి ని ఆశ్రయించారు. పనులు ఆర్భాటంగా మొదలయ్యాయి. జెసిబిలు, ట్రాక్టర్లు పనిచేశాయి. దుకాణాల ముందు ఆ యజమానులు పోసుకున్న మట్టిని, అక్రమ ఇనుప పందిళ్ళను తొలగించేశారు. బిల్లుల చెల్లింపు దశ రానేవచ్చింది. ఎర్త్‌మూవర్స్ పేరుతో (ఇద్దరు వ్యక్తులకు) ఈఓ హరికృష్ణ రూ.5.22 లక్షల పేమెంట్ నేరుగా వారి అక్కౌంట్‌కి చెల్లించేశారు. మిగిలిన రూ.3.70 లక్షల నిధులను తాము చేసిన పనులకు గాను ఇవ్వాలని సర్పంచ్-ఉపసర్పంచ్‌లు ( ఈ విషయాన్ని ఇప్పటికే చెప్పాము ), కోరగా..,జిల్లా పంచాయతీ అధికారి ఆపేయమన్నారని, ఎందుకంటే.., ఆర్అండ్‌బి పరిధిలో చేపట్టిన పనులకు, గ్రామ పంచాయతీ ఎలా బిల్లులు చెల్లిస్తుందనే అభ్యంతరాన్ని ఆయన మౌఖిక ఆదేశంగా (లిఖితపూర్వక ఆదేశాలు లేవు) చెప్పారని, అందువల్ల తత్తిమా పేమెంట్‌ని ఇవ్వడం సాధ్యం కాదని, ఆయన పత్రికలవారి సమక్షంలోనే చెప్పారు. ఇక్కడే అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ఆక్రమణల తొలగింపు ఖర్చు అక్రమమని డిపిఓనే చెప్పారుగా :**

ఆర్అండ్‌బి స్థలంలో గ్రామ పంచాయతీ నిధులు ఇవ్వకూడదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారే నేరుగా చెప్పారని ఈఓ స్పష్టం చేశారు. అంటే ఈ ఆక్రమణల తొలగింపుకోసం పంచాయతీ చేసిన రూ.10లక్షల తీర్మానమే చెల్లుబాటు కాదనేది మౌలికంగా అర్థం చేసుకోవాలి. పైగా ఇక్కడ తొలుత పేరెంట్ డిపార్ట్‌మెంట్ అయిన పిఆర్ ఇంజనీర్లు ఉండగా..,మరో ఇతర శాఖ ఆర్అండ్‌బి వారికి తీర్మానం ఇవ్వడంకూడా సాంకేతిక పరమైన ఆక్షేపణగా ఉన్నది. అది వారి పరిధికాబట్టి ఆర్అండ్‌బికి ఇచ్చామని పంచాయతీ వారు సమర్థించుకుంటున్నారు. అది వేరే విషయం. కాగా ఇందులో అనేక పొంతనలేని నిర్ణయాలు కనిపిస్తున్నాయి. ఆర్అండ్‌బి వారితోనే చెక్‌మెజర్ చేయించారు. తద్వారా ఎర్త్‌మూవర్స్‌కి రూ.5.22 లక్షల పేమెంట్ (ఇద్దరు వ్యక్తుల పేరుతో) నేరుగా వారి అక్కౌంట్లలోనే జమ చేశారు. ఈ చర్యని డిపీఓ తప్పుపట్టారు. అక్రమమని స్పష్టం చేశారుకూడా. మరి అలాంటప్పుడు ఆర్అండ్‌బి ప్రమేయాన్ని ఆయనే స్వయంగా సక్రమం కాదని చెప్పినప్పుడు, వారితో చెక్‌మెజర్ చేయించేటప్పుడు, ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకపోవడం కూడా తప్పిదమేననే ప్రాథమికంగా అనుకోవాల్సి వస్తుంది. ఇక పోతే..,సరే ఏదో కారణం చేత, రోడ్లుభవనాల వారితో ఎంబిలు తయారుచేయించుకున్నారు. పేమెంట్లు కూడా వారి ద్వారానే జరగాలి తప్ప, ఆ ఎంబి పుస్తకాలు తీసేసుకుని పంచాయతీ అధికారులు బిల్లులు చెల్లించడం కూడా సరికాదనే వాదన ఉన్నది. మొత్తం రూ.9.70లక్షల పంచాయతీ తీర్మానంలో పెండింగ్ ఉన్న చివరి పేమెంట్ రూ.3.70లక్షలు అక్రమమైనప్పుడు, ఎర్త్‌మూవర్స్‌కి చెల్లించిన రూ.5.22 లక్షలు కూడా సక్రమం కాదుకదా. అదీ తప్పే. ఎర్త్‌మూవర్స్ విషయంలో ఒక న్యాయమూ..,సర్పంచ్-ఉపసర్పంచ్ ల పేమెంట్‌కొచ్చేసరికి మరో చట్టం ఉండవు కదా. అంటే ఎర్త్‌మూవర్స్‌కి ఇవ్వడం తప్పని మా ఉద్దేశ్యం కాదు. వాళ్లు కష్టపడి పనిచేశారు, ఆ పేమెంట్లు ఆపడంకూడా అన్యాయం, కాకపోతే ఇక్కడ అసలు ఈ పేమెంట్లే చెల్లవని, స్వయంగా డిపిఓ చెబుతున్నప్పుడు, ఈఓయే ఈ రహస్యాన్ని బహిర్గతం చేస్తున్నప్పుడు..,అసలు ఇందులో ఎవరు అమాయకులు. పట్టణ ప్రజలా ? పాలకమండలా ? జిల్లా పంచాయతీ అధికారా ? ఆర్అండ్‌బి వారా ? పంచాయతీరాజ్‌శాఖా ? లేక పత్రికలా-పత్రికల్లో వచ్చిన వార్తలను చదివే పాఠకులా ? అనేదే ఇక్కడ పాయింట్ తప్ప, జెసిబిల వారి డబ్బులు ఆపమని అనడం కాదుసుమా.

**నామినేషన్ లేకుండా బిల్లులు ఎలా చెల్లించారు ?**

ఇందులో మరో ప్రధానమైన లొసుగేమంటే..,రూ.10లక్షల గ్రాంటుకి సంబంధించి..,గ్రామ పంచాయతీ ఖర్చుల రివాజు ప్రకారం..,ఏదేని పేమెంట్లు " కొటేషన్లు-బిల్లుల" ఆధారంగా జరిగినప్పుడు.,అందుకు "నామినేషన్ లేదా టెండర్" లాంటి ప్రక్రియలతో పనిలేకుండా..,లావాదేవాలు జరుపుకోవచ్చు. కానీ ఈ ఆక్రమణల తొలగింపు ప్రాజెక్ట్‌లో ఆర్అండ్‌బి వారు ఎంబి,చెక్‌మెజర్ లు చేశారంటే ఖచ్చితంగా "కొటేషన్లు-బిల్లుల" వంటి వ్యవహారం ఇక్కడ కుదరదని సీనియర్ అధికారులు కొంతమంది చెబుతున్నారు. గ్రాంటు చిన్నదే కాబట్టి టెండర్‌లు పిలవకపోయినా..,కనీసం ఎవరు తక్కువలో పనులు చేస్తారో "నెగోషియేట్" చేసి, ఆ వ్యక్తుల పేర్లను నామినేషన్‌లో పేర్కొంటూ, తదనుగుణంగా "ఎంబిల్లో" స్పష్టం చేస్తే మాత్రమే..,బిల్లులను వారికి చెల్లించాలి తప్ప..,ఈ విధానాన్ని అనుసరించకుండా "ఎంబి నెంబర్: 538/ఎ/14 ద్వారా" నేరుగా పేమెంట్లు చేసేస్తే అది కేవలం అవగాహనా లోపమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఈ అంశంలో అన్నీ పరస్పరవిరుద్ధమైన పోకడలు చోటుచేసుకున్నాయి.

**ఎవరిని నామినేట్ చేశారో రికార్డు చూసి చెబుతా : ఈఓ హరికృష్ణ**

దీనిపై అశ్వారావుపేట ఈఓ హరికృష్ణ వద్ద ప్రస్తావించగా, ఆక్రమణల తొలగింపు ప్రాజెక్ట్‌లో ఈ పనుల నిర్వహణకు గ్రామ పంచాయతీ ఎవరిని నామినేట్ చేసిందో..,తాను రికార్డు చూసి చెబుతానన్నారు. ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారి నుంచి రావి.పూర్ణచంద్రరావు ఇంటివరకూ వేసిన సిమెంటు రోడ్డుకి గ్రామ పంచాయతీ నుంచి బిల్లులు పేమెంట్ చేయలేదని స్పష్టం చేశారు.

# ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వాహనం దగ్ధం చేసిన నిందితుల అరెస్ట్

### - 8 మంది నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీస్‌లు

*పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

ఈ నెల 2వ తేదీన మండల పరిధిలోని బ్రహ్మాళ్ళకుంట అటవీ ప్రాంతంలో కొందరు వేటగాళ్ళు సంబంధిత అటవీశాఖ సెక్షన్ అధికారి ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేసిన సంఘటనలో 8 మంది నిందితులను శుక్రవారం వియం. బంజర్ పోలీస్‌లు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, ఎస్సై జి.



సూరజ్‌లు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ హనూక్ మాట్లాడుతూ బ్రహ్మాళ్ళకుంట గ్రామానికి చెందిన 8 మంది నిందితులు అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కొరకు విద్యుత్ వైర్లు అమర్చుతారని ఈ నేపథ్యంలో 2వ తేదీ సాయంత్రం విద్యుత్ వైర్లు అమర్చుతుండగా సెక్షన్ అధికారికి ఫిర్యాదు రావడంతో తన సిబ్బందితో కలిసి విద్యుత్ వైర్లు పరిశీలించేందుకు వెళుతున్న క్రమంలో అటవీశాఖ సిబ్బంది దృష్టి మరలించేందుకు ద్విచక్ర వాహనాన్ని వరిగడ్డితో దగ్ధం చేశారని సిఐ తెలిపారు. ఈ సంఘటనలో 8 మంది నిందితులు పాల్గొన్నారని, నిందితులపై పలు సెక్షన్లు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. ఖమ్మం సీపీ విష్ణు వారియర్, ఏసిపి వెంకటేష్ ఆదేశాల మేరకు ఎస్సై సూరజ్, పోలీస్ సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసును త్వరితగతిన పూర్తి చేయడం పట్ల సిఐ అభినందించారు.

## ఘనంగా భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు



*ముదిగొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*

తెలంగణ రాష్ట్ర సమితిని, భారత్ రాష్ట్ర సమితిగా ఎన్నికల సంఘం నుండి అధికార పత్రం పొందిన శుభ సందర్భంలో శుక్రవారం ముదిగొండ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముదిగొండ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు భాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున జై భారత్ రాష్ట్ర సమితి జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌లు బత్తుల వీరారెడ్డి, సిల్వారాజు, టీఆర్ఎస్ నాయకులు పసుపులేటి వెంకట్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంక మల్లయ్య, యుగంధర్, మాలోజు గోవింద్, కొమ్మూరి రమేష్, వీరనారాయణ, చావా శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పంట రుణాలను మాఫీ చేయాలి

*తిరుమలాయపాలెం,డిసెంబర్ 9, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని కిసాన్ మోర్చా నాయకులు తహాశీల్దార్ డి పుల్లయ్యకు వినతిపత్రాన్ని అందించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన (పంటల బీమా యోజన) తెలంగాణలో అమలు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు తాలు పేరుతో నిబంధనలకు విరుద్దంగా రైతులను నష్టపరుస్తున్నారు. ధరణి పోర్టల్ వలన వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. రైతులు రెవిన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తుందని అన్నారు. వెంటనే ధరణి పోర్టను సమీక్షించి రైతుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొద్దుపల్లి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్‌మేక సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు గంట్ల లక్ష్మారెడ్డి, సురేష్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

ఈ నెల 10వ తేదీ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఇ కే.రామారావు తెలిపారు. 11కేవి ఎన్‌డి ఎల్‌టి లైన్ కింద పెరిగిన చెట్టు కొమ్మలను కొట్టడం పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు పరిస్దితి గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*

రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ నెల 29,30,31 తేదీలలో ఖమ్మంనగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మికర సంఘం మూడవ రాష్ట్ర మహసభలను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి చెరువుమాధారంఠ వ్యవసాయరంగ సంక్షోభం-పరిష్కార మార్గాలు అనే అంశం పై జరిగిన సెమినార్‌లో మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టి



రైతును భూమి నుండి దూరం చేసే చట్టాల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. స్వామినాథం కమిటీ సిపారస్‌లను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతుబంధు అమలు చేయాలని, రైతుబందు లాగానే కూలీబందు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 29న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలకు రైతులు, కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, ఎరదేశి నర్సింహరావు, షేక్.మజీద్, దేగల వెంకటేశ్వర రావు, శివరాజు, నవాబు, నందు, దుగ్గి వెంకటేశ్వర్లు ,ఆకులబ్రహ్మం, తిరపతయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ సంబరాలు

*కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం అనుమతులు జారీచేస్తూ జాతీయ పార్టీగా గుర్తించిన సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు మెయిన్ సెంట్లో శుక్రవారం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మారుస్తూ దేశ రాజకీయాల్లో తెలంగాణ ప్రముఖ భూమిక పోషించే విధంగా కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇకపై టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ పార్టీగా వాడుకలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్, ‾ గంగవరపు



శ్రీనివాసరావు, అజ్మీర జమలయ్య, బైర్ల కాంతా రావు, చారుగుండ్ల సందీప్, బానోతు బాలు, బొక్కా వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ, సీహెచ్. కిరణ్, ఏనుగుల అంజి, మోర్తాల పిచ్చిరెడ్డి, గంధం వీరబాబు, రాములు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## డీపీఇ గైడ్ లైన్స్‌ను వెంటనే ఉప సంహరించుకోవాలి

*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



డీపీఈ గైడ్ లైన్స్‌ను వెంటనే ఉప సంహరించు కోవాలని మరియు 11వ వేజ్ బోర్డ్‌ను వెంటనే పరిష్కరించాలని జేవీఆర్ ఓసీపీ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ధార భీమయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు గత 10 వేజ్ బోర్డులు కూడా పోరాటాలతోనే మెరుగైన ఒప్పందాల సాధించామని 11 వ వేజ్ బోర్డులో కూడా మెరుగైన ఒప్పొందాలు జరగాలంటే మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్దంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ నర్సింహారావుకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, కె. వెంకటేశ్వర్లు, డి. నర్సింహారావు, కె. మల్లిఖార్జునరావు, ఎం. వెంకటేశ్వర్లు, భద్రు, మోతిలాల్, రవి కుమార్, రాంచందర్, అనుసారి, మొగిలి, జయరాజు,రాంమ్మోహన్, ప్రసాద్, శేఖర్, రమణ,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల హెల్త్ రిపోర్టులను పరిశీలించిన వైద్యులు



*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఇటీవల నిర్వహించినటువంటి వైద్య పరీక్షల రిపోర్టులను శుక్రవారం డిపో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ విజ్ఞప్తి మేరకు సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. నవంబర్ 27వ తేదీ నుంచి ప్రారంభమై డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహించిన గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం రిపోర్టులను వైద్య శిబిరంలో పరిశీలించారు. వచ్చిన రిపోర్టులను బట్టి సిబ్బంది ఆరోగ్యానికి సంబంధించిన పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, ఏఎంఎఫ్ వెంకటనారాయణ, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, టిఐత్రి ఆలి, ఏడీసీలు సుబ్బారావు,కృష్ణ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కె. రేణుక, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ముత్యాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VIIIth ADDL DISTRICT JUDGE: R.R DISTRICT : AT :: L.B NAGAR**
**O.S. No. 651 OF 2018**
Between:
**Hemanth Singh Thakur ...Plaintiff**
And
**Chimakurthi Srikanth ...Defendant**
To
**Chimakurthi Srikanth,**
**S/o. Seshubabu,**
Aged about 32 years, Occ: Business, R/o:Villa No.40, Blue Lagoon, Alkapur Township, Necknampur, Manikonda Village, Rajendranagar Mandal, R.R.District.
&
R/o: 1-14, Ricepeta, N.R. Petrol Bunk, Cherla, Badrachalam District.
Please take notice that, the above suit filed by the Plaintiff against you directing you to pay an amount of Rs.1,53,66,120/- (rupees One Crore fifty three lakhs Sixty Six thousand one hundred twenty only) along with interest to the Plaintiff. The said suit was posted to 26/12/2022 for your appearance and you are directed to appear by personal or through your advocate or advocates On 26/12/2022 at 10.30 A.M, before the Hon'ble 8TH ADDITIONAL DISTRICT JUDGE, R.R.DISTRICT AT L.B.Nagar, otherwise the matter will be decide on merits.
(By the Order of the Court)
**Sri Raja Gopallavan Tayi,**
**Advocates and associates**
O/o. Flat No.104, Vijaya Towers, Near khamma Sangham, Ameerpet, Hyderabad.




## హింస లేని సమాజం కావాలి -ఐద్వా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




హింస లేని సమాజం నిర్మించాలని ఐద్వా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ అన్నారు. మండల పరిధిలోని కాశీనగరం గ్రామంలో స్థానిక సర్పంచ్ పూనెం కనకదుర్గ అధ్యక్షతన ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సరియం రాజమ్మ పాల్గొని మాట్లాడుతూ .. రోజురోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికి, ఇంకా వివక్ష కొనసాగుతుందని వారు ఆరోపించారు. ప్రభుత్వాలు మహిళల కోసం చేసిన చట్టాలను కఠినంగా అమలు చేసి హింసలేని సమాజం కోసం కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నల్లబెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మిడియం జయ, సోయం పార్వతి, రాజేశ్వరి, కుంజా సరోజిని, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్ భద్రయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నందు కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా యూత్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వాహకులు నిర్దేశించిన వివిధ అంశాలలో దాదాపు 49 కళాశాలలు నుండి 700 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటగా భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జి.రాజశేఖర్‌కు చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కోఆర్డినేటర్ శ్యామ్, వీరన్న సమక్షంలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి జి.రాజశేఖర్‌ను అభినందించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశప్రజలు నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుతున్నారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దేశప్రజలు నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయనకు మద్దతు తెలుపుతున్నారని అందుకు ఉదాహరణనే ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బిజేపీ తిరుగులేని విజయాన్ని సాధించిందని బిజేపీ మండల అధ్యక్షులు తెల్లం శేఖర్, జిల్లా ఎస్సీ కార్యదర్శి జెట్టి వెంకటరాజు అన్నారు. గుజరాత్‌లో ఆ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. గుజరాత్‌లో బిజేపీ వరుసగా ఏడు పర్యాయాలు విజయం సాధించి రికార్డు సృష్టించిందని, భారత ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని, మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని వారన్నారు. ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, తెల్లం అశోక్,పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి

**-గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలంలో గతంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను గుర్తించి బోర్డులను ఏర్పాటు చేశారని, ఆ బోర్డులను తొలగించి వలస గిరిజనేతరులు భూమిని కబ్జా చేసి ఎల్‌టిఆర్ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలను నిర్మిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అమాయక నిరుపేద ఆదివాసీలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను తొలగించాలని స్థానిక తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు. ఏజెన్సీలో సెటిల్‌మెంట్ పట్టాలు లేకుండా రెవెన్యూ అధికారులు ఏజెన్సీ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయకుండా గిరిజనేతరులకు కొమ్ము కాస్తూ వారి పక్షాన మాట్లాడడం తగదని పేర్కొన్నారు. ముందుగా భద్రాచలం పట్టణంలో రెవెన్యూ భూములను ఆక్రమించిన గిరిజనేతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కానీ అమాయక ఆదివాసీల ప్రజలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించడం మంచిది కాదని రెవెన్యూ భూమి కబ్జాదారులపై దృష్టి సారిస్తే మంచిదని, అమాయకమైన ఆదివాసీ బిడ్డలకు న్యాయం చేకూరుతుందని ఈ సందర్భంగా తెలియపరిచారు. వంక వరాల బాబు, గడ్డం వెంకన్నబాబు, మడకం చిట్టెమ్మ, సోడి సీతమ్మ తదితర ఆదివాసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని ఆయన కొనియాడారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, బైరెడ్డి సీతారామారావు, వేమన రెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, అన్నెం ఆదినారాయణమూర్తి, కనుబుద్ధి దేవా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోడి చంటి, గుమ్మడి శ్రీను, కొర్సా రాఘవ, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ముస్లీం మైనార్టీ కమిటీ ఎంపిక



బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని మునళ్ళమడుగు, లక్ష్మీపురం, రామాపురం గ్రామాలలో ముస్లీం మైనార్టీ కమిటీ,గ్రామ యువజన విభాగం కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ సాదిక్‌పాషా, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి గుల్‌మొహమ్మద్‌లు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేయాలన్నారు. రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామంలో ఉన్న నాయకులు, యువత బాధ్యత వహించాలని అన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం రేగాతోనే సాధ్యమన్నారు. ముసులిమడుగు, లక్ష్మీపురం, రామాపురం గ్రామకమిటల అధ్యక్షులు మొహ్మద్‌అబ్దుల్లా(చావ), ఉపాధ్యక్షులుగా మహ్మద్, యాసిన్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌అబ్దాహీర్ షేక్, ఇమామ్ సాబ్, కోశాధికారిగా షేక్ యాకూబ్‌పాషా, కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కమిటీలో అధ్యక్షుడిగా మహ్మద్‌ముస్తఫా, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అజ్గాగర్, ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్, కోశాధికారిగా మహ్మద్ నవాజ్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, మైనార్టీ మండల ఇంచార్జ్ జక్కం సుబ్రహ్మణ్యం, మండల మైనార్టీ అ్యక్షులు షేక్ సాధిక్‌పాషా, మండల ప్రధాన కార్యదర్శి షేక్ గుల్‌మహ్మద్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలు



***మధిర, డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిన సందర్భంగా వుక్రవారం ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో సంబురాలు చేసుకున్నారు. టీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జతీయ పార్టీను ఆమోదిస్తూ కేంద్ర ఎనినసకల సంఘం ప్రకటన చేయడంతో హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంగా జడ్పీ చైర్మన్, పార్టీ మధిర నియోజెకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజు ఆదేశాల మేరకు మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయం వదనద పార్టీ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి బానాసంచా కాలుసూనత నినాదాలు చేశారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ జాతీయ పార్టీగా ఆవిర్భావంతో పాటుగా జెండా ఆవిష్కరణ జరగడంతో ఆనందోత్సాహాలతో గులాబీ శ్రేణులు మధిరలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, టీఆర్ఎస్ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాళ్లూరి హరీష్‌బాబు, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, మాధవి, నాయకులు మెండెం వెంయ్య, బోయపాటి వెంకటేశ్వరరావు, మండల యూత్ అద్యక్షులు అబ్బూరి రామన్, ఆళ్ళ నాగబాబు, జెవీ రెడ్డి, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, తొగూరు ఓంకార్, గద్దల రాజా, గద్దల నాని, జిల్లేపల్లి బాబురావు, కొంగర రవి, అబ్దుల్ కూరేశ్, సరిసా శ్రీనివాసరవు, బోగ్యం ఇందిరా, మాజీ జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, ముద్దిశెట్టి మల్లీశ్వరి, కర్నాటి పద్మావతి, భూక్యా చంద్ర, సోషల్ మీడియా టీం హన్మంతరావు, కిట్టు, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



***మధిర,డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు ఎంపి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపినీ చేవారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, 60ఏళ్ళ తెలంగాణ పోరాటాన్ని, ఆకంక్షను గుర్తించిన సోనియాగాంధీ కృషి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఆనాడు జాతీయ సలహా కమిటీ, యుపీఎ అధ్యక్షురాలిగా జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ప్రత్యేక గుర్తింపు అథార్టీ , గ్రామీణ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టంతో సహా అనేక కీలక చట్టాలు ప్రాజెక్టులను అమలు చేయటంలో సోనియాగాంధీ ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. రాబోయే రోజుల్లో మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇందిరమ్మ, సోనియమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ పుట్టినరోజు తెలంగణ మొత్తం సంతోషంతో సంబురాలు జరుపుకోవాల్సిన రోజని అన్నారు. కానీ సంబురాలు జరుపుకునే పరిస్థితులు తెలంగాణలో లేవన్నారు. ఏ ఉద్దేశాలతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో...? ఆ ఉద్దేశాలు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర లక్ష్యాలు సాధించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ఆశయాలు సాధిసానతమని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, మునుగోటి వెంకటేశ్వరరావు, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వరరెడ్డి, ఆదూరి శ్రీను, జహంగీర్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, బొమ్మకంటి హరిబాబు, బిట్రా ఉద్దండయ్య, సంపసాల రామకృష్ణ, అల్లాడి గోపాలరావు, కోటా డేవిడ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, మైలవరపు చక్రి, నూరు మొహ్మద్, ఉట్ల రాంబాబు, , దోర్నాల వీరస్వామి పాల్గొన్నారు.

# బదిలీ డాక్టర్లకు ఘన సన్మానం



***మధిర,డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు శశిధర్, బదిలీ కాగా వీరిని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయితీ సొసైటీ చైర్మన్ కోట వెంకట్‌కృష్ణ, గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి దంపతుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన పౌర సన్మానం కార్యక్రమంలో వైద్యులను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంతకాలం ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించిన సందర్భంగా సీనియర్ గ్రామ పెద్దల చేతుల మీదుగా వైద్య దంపతులకు ఘన సత్కారం చేశారు. అదే విధంగా గర్బినీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన చేస్తుననన డా॥ మనోరమకు బసినత దవఖాన మధిర 2సబ్ సెంటర్ వైద్యురాలు డా॥ కె సునీతకు పీహెచ్‌సీలో సాధారణ కాన్పులు చేస్తున్న స్టాఫ్ నర్స్ బృందం అనూష, రజిని, సృజనకు సర్పంచ్ దంపతులు ఎంపీటీసీ అల్లు రమాదేవి, అల్లు అంకుబాబు ప్రముఖ ఆర్ఎంపి వైదునయలు చావా వేణులతో పాటు గ్రామ సీనియర్ పెద్దలు ఎడ్లవల్లి సంగయ్య, గుర్రం సుబ్బారావు, ఐతం ప్రరసాద్, ఈటీవీ రామారావు, బాలగణేష్, స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు ఐతం వెంకటేశ్వరరావు, కర్లపూడి అప్పారావు, వూట్ల రాంబాబు, నన్నెబోయిన గంగరాజు, ఇతర గ్రామ పెద్దలు అందరూ పాల్గొని ఘన సన్మానం చేశారు. ఈ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని కరోనా సమయంలో విస్తృత సేవలు అందించిన వైద్యులకు వైద్య సిబ్బందిని గుర్తింపు ఇచ్చి ఘన సన్మానం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ ఐకేపీ జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొత్త లింగల సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు
## విద్యుత్ సరఫరాకు అంతరాయం

***కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

కామేపల్లి మండల పరిధిలోని కొత్తలింగాల, ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివరం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 11కెవి సబ్ స్టేషన్‌లో ఖమ్మం 33కెవి లైన్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిసునతన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. కొత్తలింగాల టౌన్, పాతలింగాల, గోవింద్రాల, పండితాపురం, ముచ్చెర్ల టౌన్, మద్దులపల్లి, సాతానిగూఎడం, బాసీత్‌నగర్ బంజార, జాస్తిపల్లి వినియోగదాఆరులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.




### విజయానికి పేదరికం అడ్డుకాదు
## నిరుపేద విద్యార్థినికి ఎంబీబీస్ సీటు



***మధిర ప్రభాతవార్త :***

పట్టుదలకు పేదరికం అడ్డుకాదని భరత్ విద్యాసంస్థల చైర్మన్ శీలం విద్యాలతా వెంకటరెడ్డి అన్నారు. భరత్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి విజయానికి పేదరికం అడ్డుకాదని నిరూపించిన అన్నెం భార్గవిని శుక్రవారం అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..శ్రమించే చేతిలో విజయం ఎప్పుడూ బానిస అవుతుందని అన్నారు. అదే సూ ర్ఫూర్తితో భార్గవి ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటేశ్వర్‌రావు, గ్రామస్తులు తల్లపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిరివేరు బుచ్చిరామయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



***ఎర్రుపాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

తెలంగాన కల సాకారం చేసిన తెలంగాణ ఆ మాతృమూరినత తెలంగాణా తల్లి మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 66వ జన్మధినం సందర్భంగా ఎఱ్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మల్లెల లక్ష్మణ్‌రావు, మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, టౌన్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ అనిల్‌కుమార్, వేముల స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుక



***బోనకల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :***

దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు రాష్ట్ర సమితి పార్టీగా తెలంగాణను సాధించి యావత్ దేశానికే ఆదర్శంగా సేవలందిసునతన్న కేసీఆర్ నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర సమితిని, భారత్ రాష్ట్ర సమితిగా ఎన్నికల సంఘం నుండి అధికార ప్రతం పొందిన శుభ సందర్భంలో మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు సారథ్యంలో స్దానిక ఖమ్మం క్రాస్ రోడ్డు నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కమిటీ సభ్యులు , పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు తినిపించు కుంటూ ఆనందాన్ని వ్యక్త పరిచారు. కార్యకర్తలు పెద్దఎత్తున జై భారత్ రాష్ట్ర సమితి జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బంధం శ్రీనివాసరావు, వేమూరి ప్రసాద్, ఇటికాల శ్రీను, సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, కొనకంచి నాగరాజు, మోదుగు నాగేశ్వరరావు, గద్దల వెంకటేశ్వర్లు, ఎనగల మురళి, షేక్ సైదా (6), షేక్ జానీ, పిల్లం వెంకటేశ్వర్లు, గంధసిరి కృష్ణ, బొమ్మకంటి నర్సింహారావు, పాల్గొన్నారు.




# రూ.354 కోట్ల వ్యయంతో కొత్తగా 643 క్వార్టర్ల నిర్మాణం

## - బోర్డాఫ్ డైరెక్టర్ల ఆమోదం : సీఎండీ శ్రీధర్

*కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ రూ.354 కోట్ల వ్యయంతో మరో 18 నెలల్లో 643 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి బోర్డాఫ్ డైరెక్టర్ ఆమోదం తెలిపినట్లు సింగరేణి సీఎండీ శ్రీధర్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం దశల వారీగా నూతన క్వార్టర్ల నిర్మాణం జరగుతుందని, 2018 నుంచి ఇప్పటి వరకు 1853 కొత్త క్వార్టర్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు విశాలమైన డబుల్‌బెడ్‌రూం క్వార్టర్ల నిర్మాణంలో భాగంగా రెండో దశలో ఈ కొత్త క్వార్టర్లను నిర్మించడానికి డైరెక్టర్ల సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణి సంస్థ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆర్జీ3, సత్తుపల్లి ప్రాంతాల్లో 1853 క్వార్టర్లను నిర్మించిందని, రెండో దశలో ఇప్పుడు మరో 643 కోట్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో 209, ఏరియాలోని రుద్రంపూర్‌లో 353, సత్తుపల్లిలో 81 క్వార్టర్లను నిర్మిస్తున్నట్లు సీఎండీ శ్రీధర్ తెలిపారు.

# గురుస్వామిని సన్మానించిన కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



అయ్యప్పదీక్ష 18వ పడి సందర్భంగా గురుస్వామి మేడిద సంతోష్‌గౌడ్‌ను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శాలువ కప్పి సన్మానించారు. శుక్రవారం జరిగిన పడిపూజలో ఆయన పాల్గొని మేడిద సంతోష్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కర్‌రావు, బండెల శ్రీనివాసరావు, బండి లక్ష్మణ్, మిర్యాల కమలాకర్, కనగాల రాంబాబు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, కనగాల బాలకృష్ణ, బీవీఆర్ కేశబోయిన కోటేశ్వరరావు, చెరకు అశోక్, రెడ్డిమళ్ల, మల్లెల నాగేందర్‌లు పాల్గొన్నారు.

# పాఠశాలలను పరిశీలించిన ప్రత్యేకాధికారి

*చంద్రుగొండ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండల ప్రత్యేక అధికారి సంజీవరావు మండలంలో మన ఊరు మనబడి పనులు జరుగుతున్న పాఠశాలలను సందర్శించారు. ఎంపీపీఎస్ మద్దుకూరు, ఎంపీపీఎస్ దామరచర్ల, ఎంపీయూపీఎస్ ఒఎండాలపాడు, ఎంపీపీఎస్ పోకలగూడెం, జెడ్పీహెచ్ఎస్ పోకలగూడెం పాఠశాలలను సందర్శించి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని హెచ్ఎంలు, ఎస్ఎంసీ సభ్యులను ఆదేశించారు. ఆయన వెంట ఎంఈవో సత్యనారాయణ, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# శివాలయం స్లాబ్ పనులను ప్రారంబించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం స్లాబ్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. దేవస్థాన వేద పండితులు, అర్చకులు, ఈవో రజనీకుమారి, దేవస్థానసంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, ఆనోత్ అనీత, రాజ్య, మహిపతి రామలింగం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*సుజాతనగర్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. సీఎం కేసీఆర్ ఇస్తున్న హామీలు అమలు మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నాయన్నారు. కాంగ్రెస్ నేత అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గర్భిణీలు, రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రజల మనోభిప్రాయాన్ని గ్రహించి సోనియా గాంధీ ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. కానీ సీఎం కేసీఆర్ నేతృత్వ విధానాలతో తెలంగాణ ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చింతలపుడి రాజశేఖర్, ఆబీద్, కరీంపాషా, మడిపల్లి శ్రీనివాస్, కసనబోయిన లక్ష్మణ్, బాలు భద్రరావు, గుండేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ సంబురాలు

*జూలూరుపాడు, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ కేంద్ర ఎన్నికల సంఘం బీఆర్ఎస్ పార్టీ ఆమోదించిన సందర్భంగా ఘనంగా బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకోవడం జరిగింది. సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు తినిపించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు లేళ్ల వెకంటరెడ్డి, ఎంపీపీ లావుడ్యా సోనీ, మండల ప్రధాన కార్యదర్శి నూన్న రంగారావు, యల్లంకి సత్యనారాయణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పనితి వెంకటేశ్వర్లు, బానోత్ ధర్మా, మైబు, గిరిబాబు, ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూధన్‌రావు, పెండ్యాల రాజశేఖర్, ధరావత్ రాంబాబు, దుద్దుకూరి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబోడు ఆదివాసీలకు పౌష్టికాహారం పంపిణీ

*చంద్రుగొండ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



మండలంలోని ఎర్రబోడు గ్రామంలో చంద్రుగొండ ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి పర్యటించారు. గర్భినీ, బాలింతలకు, పిల్లలతో ప్రీ స్కూల్‌గురించి మాట్లాడారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆరోగ్యలక్ష్మీ భోజనం, సంబంధించిన సరుకులు, బియ్యం, నూనె, గుడ్లు, పాలు, కురుకురేలు, బాలామృతం తదితర వాటిని అందించారు. ఊపర్‌వైజర్ శకుంతల, అంగన్‌వాడీ టీచర్ నీలమ్మరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దళితబందులో మీ తనయుడు పాత్ర లేదని ప్రమాణం చేస్తార

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*పాల్వంచ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే వనమా గారు దళితబందు పథకంలో మీ తనయుడు డబ్బులు వసూలు చేయడంలేదని మీ కులదైవం వెంకటేశ్వరస్వామి మీద ప్రమాణం చేస్తారా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ నిలదీశారు. శుక్రవారం పాల్వంచ పట్టణ కార్యాలయంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దళితబందు పేరుతో కొంతమంది దళారులు రెండు లక్షలు అడ్వాన్స్‌గా వసూలు చేస్తున్నారని, ఈ దందాలో ఎమ్మెల్యే తనయుడు కీలకపాత్ర పోషిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలోనే అందరికంటే పెద్ద వయస్సు కలిగిన ఎమ్మెల్యేగా మిగిలిన ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలవాల్సిన తరుణంలో కొడుకు చేసే అవినీతి, అక్రమాలకు వంత పాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. కోలా మల్లిక, కేతిని కుమారి, మునారి రాణి, గుగులోత్ సరోజ, గోపిశెట్టి ఆశ, గుంజా విమల, భీమిశెట్టి విజయ పాల్గొన్నారు.




# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*చుంచుపల్లి, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*

కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆదేశానుసారం మండలంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి మాలోత్ కోటేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కున్సోత్ హరి, చట్టు రామకృష్ణ, దరావత్ దుర్గా,శంకర్, ధరావత్ మధు నాయక్, భూక్యా హరికృష్ణ, బూరుగు మల్లేష్, నిరంజన్ నాయక్, పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 11వ వేతన ఒప్పందం త్వరగా పూర్తి చేసి అమలు చేయాలి

## - బీఎంఎస్ ఆధ్వర్యంలో బొగ్గుగనుల వద్ద ధర్నా, నల్లబ్యాడ్జీలతో నిరసన



**కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికులు బీఎంఎస్ పిలుపు మేరకు 11వ వేతన ఒప్పందంలో మేనేజ్‌మెంట్ మొండి వైఖరికి వ్యతిరేకంగా ఒక రోజు సింగరేణి వ్యాప్తంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ ఆధ్వర్యంలో ఏరియాలోని జీకేవోసీ, పీవీకే 5, వీకేడబ్ల్యూఎస్, సీపీఎస్ మెయిన్ హాస్పిటల్, జేవీఆర్ వోసీ, జీఎం కార్యాలయాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ద్వారా నిరసన పాటించారు. యాజమాన్యం గత నెల 30వ తేదీన ఏడవ మావేశంలో బీఎంఎస్ జాతీయ నాయకులు జేబీసీసీఐ సభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గత సమావేశంలో యాజమాన్యం పది శాతం, కార్మిక సంఘాలు 30 శాతం దగ్గర ఉందని, కాబట్టి యాజమాన్యం ఎంజీబీ మినిమం గ్యారెంటీ బెనిఫిట్ విషయంలో ఉదారంగా ముందుకు వచ్చి దేశంలో పనిచేస్తున్న బొగ్గు కార్మికులకు వేతనాలు పెరుగుదలలో సానుకూలంగా ముందుకు వెళ్లాల్సిందిగా కోరారు. యాజమాన్యం ముందుగా కార్మిక సంఘాలే మీరు కొంత మేరకు తగ్గి చెప్తే యాజమాన్యం తన ఉద్దేశాన్ని తెలియజేస్తుందని తెలియజేశారని, కాబట్టి అన్ని కార్మిక సంఘాలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి యాజమాన్యానికి 28 శాతంంగా తెలియజేయడం జరిగిందన్నారు. యాజమాన్యం ఇంకా కార్మిక సంఘాల తగ్గించుకోవాలని అనడంతో లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి సమావేశాన్ని బహిష్కరించి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమావేశం ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా నిరసన దినోత్సవం జరపాలని అన్నారు. ఇందులో భాగంగానే సింగరేణి వ్యాప్తంగా నిరసనలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, సంఘం చందర్, మొగిలిపాక రవి, కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, గందం సతీష్, కుమారస్వామి, సుంకర రాంచందర్, యాకుబుద్దీన్, మోహన్, ఉదయ్, కృష్ణ, అల్లి ప్రకాష్, బాలకృష్ణ, రాంసింగ్‌లు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియమ్మ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**



తెలంగాణ తల్లి, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియమ్మ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో సోనియ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ గెలుపు సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, కాలం నాగభూషణం, సుబ్బారెడ్డి, డేవీడ్ రాజ్, జక్కుల శ్రీనివాస్, జెరినీ, భూక్యా శ్రీనివాస్, ఫైజుద్దీన్, శనగ లక్ష్మణ్, వాలి, కొలిపాక సత్యనారాయణ, చంద్రకళ, తెలికపల్లి రమణమూర్తి, పవన్‌లు పాల్గొన్నారు.

# దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు

## - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:** రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని, సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జూలూరుపాడు సొసైటీ అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాపకొల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం పండించిన రైతులు మన సంఘ పరిధిలో ఉన్న 4 కొనుగోలు కేంద్రాలు జూలూరుపాడు, పాపకొల్లు కాకర్ల, పడమటి నర్సాపురం కేంద్రాల్లో రైతులు తమ ధాన్యంను తెలంగాణ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2060, సీ గ్రేడ్‌కు రూ.2040లకు అమ్మాలని, దళారులకు అమ్మి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, సంఘ డైరెక్టర్లు మనుబోలు తిరువెంగళరాజు, పాపిన్ని వెంకయ్య, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, రైతు సమన్వయ కమిటీ రామిశెట్టి రాంబాబు, కిషోర్, ఏఈవో ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. హిమాచల్‌ప్రదేశ్ గెఉలపు సోనియమ్మకి జన్మదిన కానుకగా ఇచ్చారని అన్నారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ పాల్వంచ పట్టణంలో వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. 1998 నుంచి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సోనియా అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారని, భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భార్య, 1991లో రాజీవ్‌గాంధీ హత్య తరువాత కాంగ్రెస్ నాయకులు ఆమెను ప్రధాని తీసుకోమని అడుగగా ఆమె నిరాకరించారని, లేకపోతే ఆమె ఆ రోజు దేశానికి ప్రధాని అయ్యేదని, 1997 రాజకీయ రంగ ప్రవేశం చేసిన సోనియా 1998లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారని అన్నారు. 2004 నుంచి సోనియాగాంధీ యునైటెడ్ ప్రగ్రేసివ్ ఏలియానేకు అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాంద్‌పాషా, పైడిపల్లి మనోహర్, రాయల శాంతయ్య, ల్లికార్జున్, పల్లపు వెంకటేశ్వర్లు, గద్దల రమేష్, చారీ, కట్టా సోమయ్య, లోగాని మురళి, రాంబాబు, పూనెం అను దీప్ తదితరులు పాల్గొన్నారు.



# వేతన ఒప్పంద విషయంలో కార్మికుల పట్ల మొండివైఖరిని విడనాడాలి




**కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:** కోలిండియా యాజమాన్యం 11వ వేజ్ వేతనం ఒప్పంద విషయంలో బొగ్గుగని కార్మికుట పట్ల మొండి వైఖరికి నిరసనగా బావుల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి బొగ్గుగని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. కొత్తగూడెం ఏరియా జీకేవోసీ, 5 షాఫ్ట్, వీకే 5, సింగరేణి జీఎం కార్యాలయంల వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత నెల 30న కోల్‌కత్తాలో జరిగిన బొగ్గుగని కార్మికుల 11వ వేజ్‌బోర్డు 7వ సమావేశంలో కోలిండియా యాజమాన్యం ఎలాంటి పరిష్కారం చేయకుండానే జాతీయ కార్మిక సంఘాలు, ఈ సమావేశాన్ని బహిష్కరించాయని, డీపీ గైడ్ లైన్స్‌తో సంబంధం లేకుండా అధికారుల జీతాలతో ముడి పెట్టకుండా 50 శాతం వేతనాలు, సౌకర్యాలు పెంచి వెంటనే వేతన ఒప్పందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోడ రమేష్, కందగట్ల సురరేందర్, ఎల్.విశ్వనాథం, చార్వాక, ఆంజనేయులు, ఆఫీజ్, భూక్యా కిషన్, అలీముద్దీన్, జూపాక రాజేష్‌లు పాల్గొన్నారు.



# దేశానికి కావాల్సింది కాంగ్రెస్ పార్టీనే

**- బీజేపీ, టీఆర్ఎస్‌పార్టీలతో అభివృద్ధి జరగదు**

**- తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా**

**-భద్రాచలం ప్రజలు దేవుళ్లు**

**- జిల్లాలో 5 అసెంబ్లీ స్థానాలు గెలిపిస్తా**

**- ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య**



***మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:***

దేశానికి కావాల్సింది కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న రోజుల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని ఖచ్చితంగా రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేయాలని భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్‌ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్మాణ సభలో పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. మాటలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకోవడానికి దాచుకోవడానికే పరిమితమయ్యారని అన్నారు. ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఏమీలేదని, ఏజేన్సీ, వెనక బడిన ప్రాంతాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ 2014లో భద్రాచలంకు రూ.100 కోట్లు ఇస్తానని వందరూపాయలు కూడా ఇవ్వలేదని, ఈ మధ్య గోదావరి వరదలు వచ్చినప్పుడు వచ్చి రూ.1000 కోట్లు ఇస్తానని వెయ్యి రూపాయలు ఇవ్వలేదన్నారు.





రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని, అందరూ గట్టిగా కష్టపడి పనిచేయాలన్నారు. తను పార్టీ మారుతున్నట్లు, కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లిపోతున్నాని దయచేసి తప్పుడు వార్తలు రాయవద్దన్నారు. తన తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని అన్నారు. భద్రాచలం ప్రజలు దేవుళ్ల అని, భద్రాచలం తన దేవాలయం అని, ఎక్కడకు వెళ్లనని ఆయన అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ వీడి వెళ్లిపోయారని, ఒక్కడినే ఉన్నాని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా, భద్రాచలం ఎమ్మెల్యేగా జిల్లాలో 5 నియోజకవర్గాలు గెలిపిస్తానన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో మండల పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చందాలింగయ్య దొరం, టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్, బుడగం శ్రీనివాస్, నల్లా దుర్గా ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, చింతిర్యాల రవికుమార్, సాయిని వెంకటేశ్వరరావు, మహ్మద్‌ఖాన్, బుద్దరాజు నవీన్ బాబు, జలీల్‌ఖాన్ పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, నియోజక వర్గ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, జి.రామనాథం, కోర్సా ఆనంద్. జి.కేశవరెడ్డి. నవీన్, తాటి సావిత్రి, కొమరం రాంమూర్తి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టం మేరకే నేనున్నా

**- మాజీ యంపి పొంగులేటి**

***దమ్మపేట రూరల్ ,ప్రభాతవార్త :***

ప్రజలు ఎప్పుడు ఏవిధంగా కోరుకుంటారో... ఆ విధంగా నేను ఉంటానని,' రాబోయే రోజుల్లో మారనున్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని ఆత్మీయులతో కలిసి ముచ్చటిస్తున్న సమయంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో ఆయన పలు శుభకార్యాలకు, పరామర్శలకు హాజరయ్యారు. ఈ సందర్బంగా మొద్దులగూడెం లోని మోరంపూడి వెంకటేశ్వరరావు ఇంటివద్ద ఆయా గ్రామస్థులు, పెద్దలతో కొద్దిసేపు ఆయన మనసువిప్పి ముచ్చటించారు. " ఏ పెద్దాయన , ఎలా ఉన్నాయి. గ్రామంలో రాజకీయాలు. " అంటూ పలకరించారు. ఒకటి రెండు నెలల్లోగానే రాబోయే రాజకీయ పెనుమార్పుతో సమీకరణాలు మారవచ్చుననే ఆశాజనకమైన చర్చల వెనుక కార్యకర్తలలో, అభిమానులలో ఉత్కంఠత నెలకొంది. ఈ విషయమై స్థానికులు కొందరు అడిగిన ప్రశ్నలకు జవాబు ఇస్తూనే " ప్రజలు ఎప్పుడు, ఏమి కోరుకుంటారో..ఏది కావాలో మనకంటే ప్రజలకే బాగా



తెలుసునన్నారు. ప్రజల కోరిక ప్రకారం ఏమి చేయమంటే అదే చేసేందుకే నేనున్నా." అంటూ అభిమానులతో మాటామంతి జరిపారు. అంతకు ముందు గండుగులపల్లిలోని ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన దంపతులకు వస్త్రాలను అందదించి ఆశీర్వదించారు. మొద్దులగూడెం , అప్పారావుపేట లలో ఇటీవల మృతి చెందిన పలుకుటుంబాల సభ్యులను పరామర్శించారు. దొడ్డా సత్యం అల్లుడు బొంతు సత్యనారాయణ , మోరంపుడి వెంకటేశ్వరరావు తల్లి లీలావతి, నాయుడుపేటలోని ఈలప్రోలు చెన్నారావు కుమారుడు ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను ఆత్మీయంగా పలకరించి ఓదార్చారు. కార్యక్రమంలో మువ్వా విజయ్‌బాబు, జారె ఆదినారాయణ, మండల నాయకులు దారా యుగంధర్, రావు గంగాధరరావు, యరగొర్ల రాధాకృష్ణ, దొడ్డా రమేష్, దొడ్డా బాస్కర్, రావు పండుబాబు, పండూరి వీరబాబు, సాయిల నర్సి, తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ అమలు చేయాలి

**- మణుగూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**

***మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:***



ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఒక లక్ష రూపాయల రైతు వ్యవసాయరుణ మాఫీ హామీని వడితో సహా సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రమణుగూరు తహసీల్దార్ కె. నాగరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీంద్రనాథ్, బీజేపీ మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, జిల్లా నాయకులు మీసాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వబడును

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. స్వామి**

***మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:***



శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వబడును అని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి. స్వామి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. మణుగూరు డిపో పరిధిలో గల ప్రజలకు వివాహ, విహారయాత్ర, శబరిమల లాంటి శుభకార్యాలకు ఆర్టీసీ ఆధ్వర్యంలో రాయితీతో కూడిన బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు, తక్కువ ధరతో సుఖవంతమైన, సురక్షితమైన ప్రయాణ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకుని 10 శాతం రాయితీని పొందాలని ఆయన తెలిపారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశంలో అధికారంలో ఉన్న బిజేపీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు దేశాన్ని బ్రస్ట్ పట్టించేవిధంగా పాలన సాగిస్తూ మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తూ లౌకికవాదాన్ని గాలికి వదిలేశాయని, ఇటువంటి దుర్మార్గమైన పాలనను అంతమొందించేందుకు సుస్థిరమైన ప్రజాస్వామ్యాన్ని అందించాలనే లక్ష్యంతోనే కేసిఆర్ దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి బిఆర్ఎస్ పార్టీని ఆవిష్కరించారని ఆయన అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి , జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎం.డీ.జానిపాషా, తునికి కామేష్, ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, మడకం రామారావు, సర్పంచ్‌లు మట్టా శివాజీ, ఇర్పా చంటి, సోడి కొండయ్య, కాటిబోయిన వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, జుంజురి లక్ష్మి, సరియం సీతారామయ్య, కారం జయ, మడకం నాగేందర్, ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, కొమ్ము రంజిత్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# 18న జరిగే జర్నలిస్టుల మహాసభలను జయప్రదం చేయండి

**ఉమ్మడి జిల్లాల జర్నలిస్టులు భారీగా తరలిరండి**

**జర్నలిస్టుల సన్నాహక సమావేశంలో ఆకుతోట ఆదినారాయణ**



*ఖమ్మం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*

ఈ నెల 18న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యుజె,టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ సభలకు జర్నలిస్టులు భారీగా తరలిరావాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ శుక్రవారం పిలుపునిచ్చారు. ఖమ్మం డీపీఆర్సీ భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సన్నాహక సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు వెన్నెబోయిన సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజే (టీజీఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట దినారాయణ మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లాల జర్నలిస్టులు 18న ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లెఓ జరిగే సభలకు భారీగా తరలిరావాలన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నరాయణ సారధ్యంల ఏర్పాటైన జర్నలిస్టుల యూనియన్ అనేక సంక్షేమ పథకాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ సహకారంతో వారికి అండగా నిలుస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమాభివృద్ధి కోసం యూనియన్ నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. 18న జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాగర్‌తో పాటు సంఘం రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సుడ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర మేయర్ పూనకోలు నీరజ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభల విజయవంతం కోసం వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 18న ఉదయ 10గంటల నుండి జరిగే ఈ సభలకు జర్నలిస్టులు సకాలంలో హాజరు కావాలని ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినార్యాణ, జిల్లా నాయకులు జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్‌రెడ్డి, రామిశెట్టి విజేత, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, షేక్ జానీపాషా, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అద్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, శెట్టి రజనికాంత్, సంతోష్, ఉపేందర్, భాస్కర్, పిన్నెల్లి శ్రీనివాస్, సత్తుపల్లి డివిజన్ నాయకులు తోట కిరణ్, ఆసోతు వెంకటేశ్వరరావు, యంగల సురేష్, మదఇర డివిజన్ అద్యక్ష కార్యదర్శులు దనిశెట్టి శ్రీనివాసరావు, వినోద్, పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దానకర్ణ, ఉపేందర్, ఇల్లందు డివిజన్ నాయకులు శోభన్, గుర్రం రాజేష్, తదతరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్‌లో ప్రతిభ కనబరిచిన ఆర్‌జేసీ విద్యార్థులు

*ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్‌లో స్థానిక ఆర్‌జేసీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా గ్రూప్ డ్యాన్సలో పాల్గొన్న విద్యార్థులు ద్వితీయ స్థానం పొంది వారి ప్రతిభ కనబరిచారు. కాగా పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం పొందిన సదరు విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సదరు విద్యార్థులు మరీంత వృద్దిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీపతి, డిగ్రీ అండ్ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ లింగయ్య, కళాశాల డిగ్రీ అండ్ పీజీ ఎన్ఎస్ఎస్, పీవో రమేష్, ఇంటర్ ఎన్ఎస్ఎస్‌పి ఓ రాంబాబు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బిజేపీనే

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలో బిజేపీ మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో గుజరాత్ ఎన్నికల్లో బిజేపీ పార్టీ ఏడు పర్యాయాలు వరుసగా గెలిచి అఖండ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బస్టాండ్ గాంధీ బొమ్మ సెంటర్‌లో మిఠాయిలు పంచి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ .. దేశంలో మోదీ అందిస్తున్న సుపరిపాలన, అవినీతి రహిత పాలనకు ఈ విజయం నిదర్శనం అన్ని, ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు చేసినా బిజేపీ విజయాన్ని ఆపలేకపోయాయని అన్నారు. ఈ విజయ స్ఫూర్తితో ఉత్సాహంతో పనిచేసి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి, బిజేపీ అధికారంలోకి వచ్చేలా చేస్తామని, రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బిజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు పొగాకు పూర్ణచంద్, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, కార్యదర్శిలు ఆలెం సమ్మయ్య, కొండేటి చంద్రశేఖర్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సాధన లోకనాథం, గొంది ముయ్యన్న కొర్సా సురేష్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్డీ యాకూబ్‌ద్దీన్, ఎస్డీ మైనుద్దీన్, కుర గుత్తయ్య పాల్గొన్నారు.




## వీడియో జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

**రాష్ట్ర నాయకులు సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక**

*ఖమ్మం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*



తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ (టీవిజెఎ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ నాగరాజు తిరిగి ఎన్నికైయ్యారు. ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె ఫయాజ్, కోశాధికారిగా మంద శరత్ ఎన్నికైయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడుగా గడ్డం సతీష్, సహాయ కార్యదర్శిగా రంగా నాగేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. టీవీజెఎ రాష్ట్ర అధ్యక్షులు వనం నాగరాజు, ప్రధాన కార్యదర్శి నందూరి హరీష్, మాజీ అద్యక్షులు తీగుళ్ళ శ్రీనివాస్‌ల సమక్షంలో టీవీకెఎ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం స్థానిక డీపీఆర్సీ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీనీ టీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్ అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్న టీయుడబ్ల్యుజె ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయలని వారు పిలుపునిచ్చారు. టీవీజేఏ నూతన కమిటీ సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీయుడబ్ల్యుజే ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, చిర్రా రవి, బొల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితి పార్టీగా ఆమోదిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పార్టీ అధినేత సీఎం కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులందరికీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి తెరాస జాతీయ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించిందని, ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంధకారాన్ని చేదించి, చిరు దీపంలా మొదలైన ప్రగతి ప్రస్థానం దీపావళిగా మారి దేశం మొత్తం వెలుగులు నింపుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి దేశం ఆచరిస్తుందని, తెలంగాణలో మొదలైన ప్రగతి వెలుగులు దేశమంతలా విరజిమ్ముతున్నాయని అన్నారు.

## వలీపాషా కుటుంబానికి నష్టపరిహారం అందజేసిన సీఈ

*పాల్వంచ, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:*



ఇటీవల కేటీపీఎస్ 5వ దశలో బాయిలర్ ట్యూబ్ వద్ద జరిగిన ప్రమాదంలో మరణించిన ఆర్టీజన్ ఎస్‌కే వలీపాషా కుటుంబానికి రావాల్సిన నష్టపరిహారం బాపతు పైకం రూ.16,49,828ల డీడీని సీఈ ప్రభాకర్‌రావు చేతుల మీదుగా వలీపాషా కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీవై సీసీఏ రామారావు, బాయిలర్ డీఈ ఫైజుద్దీన్, ఏడీఈ భాగం రాధాకృష్ణ, వలీపాషా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం కరకగూడెం మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఇంటివద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

పినపాక ప్రభాతవార్త:



భారతీయ రాష్ట్ర సమితి పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు టిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరేష్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరానిని నరేష్‌రెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు భవాని శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు కృషితో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. 2023లో భారతీయ రాష్ట్ర సమితి హ్యాట్రిక్ సాధిస్తుందని అన్నారు. స్థానిక తోగూడెం ఎంపిటిసి, మండల ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడు చింతపంటి సత్యం పాల్గొన్నారు.

## తుడుందెబ్బ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వర్సా శ్రీనివాస్, పూనెం శ్రీను

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా నూతన కమిటీని స్థానిక పద్మశాలి భవన్ నందు ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. నూతన తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులుగా వర్సా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూనె శ్రీను, ఉపాధ్యక్షులుగా పూనెం సూర్యనారాయణ,వజ్జా ఏర్రయ్య, తంగెళ్ల బ్రహ్మయ్య, ఈసం కృష్ణ, సహ కార్యదర్శిగా దుగ్గారపు వీరభద్రయ్య, కార్యదర్శిగా కన్నయ్య, కోశాధికారిగా రామచంద్రు, ప్రచార కార్యదర్శిగా పూనెం వెంకటేశ్వర్లతో పాటు మరో ఐదుగురిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పినపాక ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం, నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారంలో క్రాస్‌రోడ్ గల పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పోలేబోయిన శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని కానుకగా సోనియా గాంధీ ఇచ్చారు అని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీకి రుణపడి ఉండాలన్నారు. దేశ ప్రధానిగా అవకాశం వచ్చిన దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సోనియా గాంధీకి ప్రధాని పదవిని తృణప్రాయంగా వదిలేసిన మహోన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సోనియా గాంధీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలేబోయిన శ్రీవాణి, గంగరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, మండల నాయకులు పొనుగోటి చందర్‌రావు, చందా వరప్రసాద్, యాలం బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజేపీ నాయకులు

పినపాక, ప్రభాతవార్త :



బిజేపీ మండల కిసాన్ మోర్చా మండల శాఖ, బిజేపీ మండల అధ్యక్షులు ధూళిపూడి శివప్రసాద్ ఆద్వర్యంలో శుక్రవారం రైతు సమస్యలపై తహసిల్దార్ ఉషా శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజన (పంటల భీమా యోజన) తెలంగాణలో అమలు చేయక రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని, రెవెన్యూ శాఖలో తీసుకువచ్చిన ధరణిపోర్టల్ వలన రైతులు హక్కులు కోల్పోయి ఇబ్బందులు పడుతూ రెవెన్యూ కార్యాలయాల చూట్టూ తిరగాల్సి వస్తుందని, ధరణి పోర్టల్‌లోని తప్పులు సరిచేసి నిజమైన అర్హత గల రైతులకు భూ హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే బీజేపీ కిసాన్‌మోర్చా రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి శివప్రసాద్, జిల్లా కార్యదర్శి దంతులూరి రామచందర్‌రాజు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పటేల్, వెంకట్, నారాయణ, బిజేపీ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కబళిస్తున్న కాలుష్యం

**- కాలుష్యంతో**

**శ్వాసకోస,చర్మవ్యాధుల రోగాల**

**బారిన పడుతున్న జనం**

మణుగూరు రూరల్,డిసెంబర్ 09 ప్రభాతవార్త:

అసలే చలిపులి వణికిస్తోంది..ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. చలి తీవ్రతతో పిల్లలు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





మణుగూరు మండల కేంద్రంలో ఓవైపు సింగరేణి ఓపెన్‌కాస్టు కారణంగా వచ్చే రసాయనిక దుమ్ము, మరోవైపు మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా పట్టణ ప్రజలు కాలుష్య కోరల్లో ఉక్కిరి బిక్కిరి అవుతూ..దీర్ఘ కాలిక సమస్యలు తెచ్చుకుంటున్నారు. మణుగూరు ప్రాంతానికి కూతవేటు దూరంలోని సిఎస్‌పి కాటా పరిసర ప్రాంతాల్లో రోడ్డుకు పక్కనే డంపింగ్ యాడ్‌ను తలపించే వ్యర్ధాలను,ప్లాస్టిక్ కవర్లను, ఇష్టానుసారంగా పడవేస్తున్నారు.మరి కొందరు వాటిని తగుల బెట్టడంతో చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు కాలుష్యపు కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్నారు. దట్టమైన పొగలతో కనీసం వాహనదారులు వాహనాలు నడుపడానికి సైతం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వ్యర్ధాలను,ప్లాస్టిక్‌ను తగుల బెట్టడం వల్ల పర్యావరణంలో పెనుమార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మణుగూరు మండల ప్రజలు కాలుష్య దెబ్బతో శ్వాసకోస,చర్మవ్యాధుల రోగాల బారిన పడుతున్నారు. అదేవిధంగా ఓసి-వలన ఇండ్లలోకి,పచ్చని చెట్లపై సైతం బొగ్గు దుమ్ము నిండిపోయి కనిపిస్తున్నాయి. కలుషిత గాలి ఆరోగ్యవంతులపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా ఆస్తమా రోగులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుందని నిపుణులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెత్త,వ్యర్ధాలను రోడ్డు పక్కనే కాల్చే,పడవేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.

# నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన యాకయ్య: తమ్మినేని

## సీపీఎం సీనియర్ నాయకుడు యకయ్య మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :
సీపీఎం సీనియర్ నాయకుడు దేవులపల్లి యాకయ్య శుక్రవారం వేకువజామున గుండెపోటుతో ఇల్లెందులో మృతి చెందారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్న ఉద్యోగాన్ని వదిలేసి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా పేరుంది. దేవులపల్లి యాకయ్య మృతి వార్త తెలియగానే సీపీఎం ముఖ్య నాయకులు మొత్తం ఇల్లెందుకు చేరుకున్నారు. ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటివద్ద సంతాపసభ ఏర్పాటు చేశారు. సంతాపసభలో పాల్గొని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్న ఉద్యోగాన్ని వదిలేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ఆదర్శవాది దేవులపల్లి యాకయ్య అని కొనియాడారు. గుండెపోటుతో హఠాన్మరణం చెందిన యాకయ్య భౌతికకాయాన్ని సీపీఎం రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వం, సీపీఐ, న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, టీఆర్ఎస్, టీడీపీ,



న్యూడెమోక్రసీ పార్టీలతో పాటు, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు సందర్శించి సంతాపం తెలిపారు. సంతాప సభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలి యాకయ్యను చూసి నేర్చుకోవచ్చని అన్నారు. తాను ఒక్కడే కాకుండా కుటఉంబాన్ని మొత్తం సీపీఎం పార్టీలో నిలబేలా చేశారని పార్టీ ఎదుగుదల కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలో, జిల్లాలో పార్టీ అవసర నిమిత్తం ఎక్కడికి పంపినా వెళ్లి బాధ్యతలు నిర్వహించారని పార్టీ విస్తరణలో పార్టీ నిర్మించడంలో చివరి శ్వాస వరకు కృషి చేసిన మహానాయకుడని కొనియాడారు. ఇల్లెందు మున్సిపాలిటీలో మూడు పర్యాయాలు వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలిచారని, కష్ట సమయాల్లో పార్టీని అంటిపెట్టుకొని ఎన్ని అవరోదాలు వచ్చినా జంకకుండా పార్టీ పిలుపుని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్మిక రంగంలోనూ, వ్యవసాయకూలీల సమస్యలపైన, అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించారని, పార్టీ పట్టణ, డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడుగా కూడా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. యాకయ్య లేని లోటు పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంతాపసభలో సీపీఎం కేంద్ర, రాష్ట్ర, జిల్లా నాయకులు బి.వెంకట్, పోతినేని సుదర్శన్, పాలడుగు భాస్కర్, పి.రాజారావు, కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, పి.సోమయ్య, సాదుల శ్రీనివాస్, మండల కార్యదర్శి అబ్దుల్ నబి, ప్రజాపంథా నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు కె.సారయ్య, న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, టీడీపీ నాయకులు ముద్రగడ వంశీ, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, యాకూబ్‌షావలి, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 76వ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని, 60ఏండ్ల నిరీక్షణకు తెర దించుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప వ్యక్తి అన్నారు. యావత్తు తెలంగాణ రాష్ట్రం సోనియమ్మకు రుణపడి ఉందన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్ నాయక్, సర్పంచులు లకావత్ సునీత,



కోడెం సులోచన, భూక్యా విజయమోహన్, ధరావత్ రాంజీనాయక్, ధరావత్ బాలునాయక్, కిన్నెర నాగయ్య, మాలోత్ రామచంద్రనాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దరావత్ అనురాధ, ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు,



మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, బండి నర్సింహారావు, కొర్ర రాములు, చామంతుల విశ్వనాథం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దిండిగల శబరినాథ్, కాలంగి చలం, భూక్యా సీతారాములు, ఎన్నమాల దాని యల్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా శ్రీరాములు, మాలోత్ బావుసింగ్, అజ్మీర శివ, ఆలోత్ శివ, ఉపేందర్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, లావుడ్యా వినోద్, లావుడ్యా సాయికుమార్, లావుడ్యా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఏవో తారాదేవికి ఘనం సన్మానం

కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నైస్తం పురస్కారానికి అందుకున్న మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవిని శుక్రవారం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బానోతు సునీత రామదాసు నాయక్, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా సారధ్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు శాలావా కప్పి సత్కరించారు. ఏజన్సీ ప్రాంతంలో బాధ్యతయుతంగా పనిచేస్తుండటంతో కృషికి గుర్తింపుగా అరుదైన గౌరవం ఆమెకు లభించటం హర్షనీయమన్నారు.

## రమేష్‌కు సన్మానం



ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం పురస్కారాన్ని అందుకున్న ప్రముఖ సామాజికవేత్త, జతీయ ఉత్తమ అవార్డు గ్రహిత, కామేపల్లి వార్త సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్‌ను శుక్రవారం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బానోతు సునీత రాందాసునాయక్, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తాల సారద్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అదకిఆరులు, ఉద్యోగులు శాలువా కప్పి సత్కరించారు.

## డిప్యూటీ తహశీల్దార్‌గా రహిం

కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :
కామేపల్లి డిప్యూటీ తహశీల్దార్‌గా మహమ్మద్ రహీం శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహశీల్దార్ టి రవీందర్‌ను జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ ఏన్కూరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఖమ్మం అర్బన్ మండలం ఎలక్షన్ విభాగంలో డీటీగా పని చేస్తున్న మహమ్మద్ రహీంను నియమించడంతో యన బాధ్యతలను స్వీకరించినట్లు తహశీల్దార్ కోట రవికుమార్ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :
ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ కోరారు. పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బానోతు సునీత, రామదాస్‌నాయక్, ఎంపీడీవో పీవీఎస్ ఎన్ గుప్తాకు శుక్రవారం లిఖితపూర్వకంగా విన్నవించారు. ప్రదానంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఎంపీ మాలోత్ కవిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్హులైన బీసీలు, మైనార్టీలకు ఇల్లందు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదన్నారు. పింఛన్ విషయంలో ఆన్‌లైన్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీలైనంత త్వరగా ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ధరణి పోర్టల్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి అర్హులైన వారికి భూమి పట్టాలు ఇవ్వాలని కామేపల్లి హాస్పిటల్‌ను 24హాస్పిటల్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. కొత్త రేషన్ కార్డులకు అతి, గతి లేదన్నారు. అనేక మంది రేషన్ కార్డుల సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు.




## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా ఏర్పడింది. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకల్లో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవితతో పాటు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు కవిత పాల్గొన్న ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.

## జాతీయ పార్టీ హోదా పొందడం గొప్ప విషయం



ఇల్లెందు, ప్రభాతవార్త :
టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా హోదా పొందడం గొప్ప విషయమని ఇల్లెందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీగా ప్రకటిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన సంధర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరణ చేయడం గొప్ప విషయం అన్నారు. ఈమేరకు శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్‌ను, బీఆర్ఎస్‌గా 283 మంది ప్రతినిధులు తీర్మాణంపై సంతకాలు చేశారని దానిని కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిందన్నారు. ఈ ప్రకటన చరిత్రలో మరొక కొత్త ధృవతార వెలిసిందని అన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంబురాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, నాయకులు పీవీ కృష్ణారావు, ఎస్‌కె పాషా, నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జేకే శ్రీను, గిన్నారపు రజిత, బోడ బాలు, కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ఆంతోటి అచ్చయ్య, గిన్నారపు రాజేష్, కుంట నవాబ్, సనా రాజేష్, పాలడుగు రాజశేఖర్, నెమలి ధనలక్ష్మి, రాజూరి మంజుల, చంద్రావతి, నారాయణమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు మంగీలాల్ దంపతుల అన్నదానం

కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 36వ రోజు పీఠం గురుస్వాములు తంగిలపల్లి తిరుపతయ్య స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామిల ఆధ్వర్యంలో కొత్రతండా వాస్తవ్యులు జాటోత్ మంగీలాల్ వారి ధర్మపత్ని జాటోత్ సరోజ, కుమారుడు పవన్‌స్వామి, కుమార్తె శ్వేతలు పడిపూజ కార్యక్రమంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించి మాలదారులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి పీఠం స్వాములు దుంపటి ఉపేందర్‌స్వామి, హీరాలాల్ స్వామి, తాత నరేష్‌స్వామి, మురళి స్వామి, నవీన్ స్వామి, రాజేష్ స్వామి, నిఖిల్ స్వామి, రవి స్వామి, గ్రామ పెద్దలు పడిపూజ నిర్వహించారు.

# దేశ రాజకీయాల్లోనే బీఆర్ఎస్ ది కీలక పాత్ర : ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) బీఆర్ఎస్ గా మారిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేశ రాజకీయాల్లోనే కీలక పాత్ర పోషించేందుకు భారత రాష్ట్ర సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు



సీఎం కేసీఆర్ నాయకత్వంలో భారత దేశ రాజకీయాల్లోనే బీఆర్ఎస్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం తరపున ప్రజలు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, , అద్దంకి అనీల్, మల్లూరు పద్మావతి అంకం రాజు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు,యూత్ అధ్యక్షులు వల్లబనేని పవణ్ తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఆర్ఎంపి మృతి

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
అనుమానస్పద స్థితిలో రక్తపు మడుగులో వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వినాయకపురం ముత్యాలమ్మ గుడి ఆలయ సమీపంలో ఉదయం సమయంలో ఒంటిపై రక్తపు మడుగులో విగత జీవిగా పడిఉన్న వ్యక్తిని స్థానికులు గమనించి పోలీస్‌లకు సమాచారం అందించారు. కాగా ఎస్ఐ రాజేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు మండల పరిధిలోని తిరుమలకుంటకు చెందిన ఆర్ఎంపి వైద్యుడు చంద్రధర్‌రావుగా గుర్తించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





**మార్చురీ వద్ద కుటుంబీకుల ఇబ్బందులు**

ఒక పక్క గంపెడు దుఖంతో ఉన్న మృతుల కుటుంభీకులకు శవ పంచనామా వద్ద ఇక్కట్లు తప్పడం లేదు. మార్చురీ గద వద్ద పడిగాపులు కాస్తూ నానా అవస్థలు పడుతున్నారు. శుక్రవారం సాయంత్రం వర్షం ఒకపక్క పడుతుండగా మార్చురీ వద్ద కరెంట్ లేక పోవడంతో దోమల్లో మృతుడి బంధువులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. అదికారులు ఎప్పుడు వచ్చి పంచనామా చేసి మృతదేహం అప్పగిస్తారో అంటూ కన్నీళ్ళను దిగమింగుకొని గత్యంతరం లేని పరిస్థితుల్లో వేచి చూడాల్సి వస్తుంది. అసలే బాధల్లో ఉన్న వారికి ఈ బాధలు ఏమిటని స్థానికులు పలువురు ప్రశ్నిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకు రాజీలేని పోరాటం

## -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌రెడ్డి

**భద్రాచలం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇంట్లు, ఇళ్ల స్థలాలతో పాటు జర్నలిస్టు బంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను అందజేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యాక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్నదని టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర



వ్యాప్తంగా ఉనన జర్నలిస్టుల సమస్యల సాధనకు పదే పదే రాష్ట్రముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు, సమాచార, పౌరసంబంధాల కమీషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లిందని గుర్తుచేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేసే ఏకైక జర్నలిస్టు యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది జర్నలిస్టులు పని చేస్తున్నారని అందులో కొంత మందికైనా పూర్తిస్థాయిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలో 100% ఉచిత విద్య అందించాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కక్ష్యపూరితంగా రాష్ట్రంలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత కూడా టిడబ్ల్యూజేఎఫ్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రవికుమార్, వెలమ రాజేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ రామిశెట్టి సైదయ్య, కటారి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మధులిక, జిల్లా కమిటీ సభ్యులు శివ నాగిరెడ్డి, బి.పుష్పగిరి, పి.రాధాకృష్ణ, ఎం.గోపి, బలరాం, సుధాకర్, హరీష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## యాకయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ ఇల్లందు నియోజకవర్గం నాయకులు దేవులపెల్లి యాకయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని బూర్గంపహాడ్ సిపిఎం పార్టీ మండల కమిటీ పేర్కొంది. యాకయ్యకు సంతాపం తెలుపుతూ ఫోటోకి పూలదండ వేసి నివాళులు అర్పించారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు జోహర్లు కామ్రేడ్ ఇల్లందు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని తన సింగరేణి ఉద్యోగం కూడా వదులుకొని సిపిఎం పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పూర్తి కాలం సిపిఎం పార్టీలో పనిచేస్తూ ఆ ప్రాంతం ప్రజల ఆదరణ పొందిన గొప్ప నాయకుడని అలాంటి నాయకుడు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన కార్మికుల హక్కుల కోసం నిరంతరం అలుపెరగకుండా పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమని తెలిపారు. యాకయ్యకి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భయ్యారాము, నిమ్మల అప్పారావు, బర్ల తిరుపతయ్య, శనగ రమేష్, వీరయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం ఆఫీస్ వద్ద ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:**



బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందంలో డీపీఈ నిబంధనలు రద్దు చేసి వెంటనే వేతన ఒప్పందం పరిష్కరించాలని కోరుతూ ఏఐటీ యూసీ మణుగూరు ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జీఎం ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నజీరుద్దీన్‌బాబు, రాంనర్సయ్య, శివయ్య, సుభాని, నాగరాజు, ఈశ్వర్, సుధాకర్, మల్లేష్, శ్రీనివాస్, సందీప్, కుమారస్వామి, అలీ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదించడం పట్ల బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియమ్మఅని అన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి జల్లిపల్లి దేవరాజ్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆప్షన్ సభ్యురాలు వగ్గెల పూజ, ఎస్‌కె పాషా, బూసి పాండురంగ, వేముల భారతి, సత్యవరపు తిరుమల, బాలయ్య, తగరం రాజేష్, నజీర్, మరియమ్మ, అమర్‌నాద్, మహేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎంపిపి



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యపై జిల్లా కలెక్టర్ అనుదీప్ స్పందించడం జరిగింది. ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి గురువారం కలెక్టర్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఆయన పంచాయతీ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా శుక్రవారం అధికారులు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. డ్రైనేజీ ఏర్పాటు ప్లానింగ్ మరియు ఖర్చు అంచనాను వేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ సమస్యపై సత్వరం స్పందించిన నేపథ్యంలో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇఇ సుధాకర్, డిఇ వేణుగోపాల్, జెఇ శ్రీధర్, శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో గొలుసు తస్కరణ

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియా పరిధిలో దేవరకొండ శిరీష అనే మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తి గొలుసు తస్కరించిన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. సదరు మహిళ ఉదయం వాకిలి శుభ్రం చేస్తుండగా ఓ వ్యక్తి వచ్చి ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్లిపోయాడు. దాని విలువ సుమారు రూ.80 వేలు వరకు ఉంటుందని అంచనా. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## విద్యుత్ స్తంభం ధ్వంసంపై ఫిర్యాదు

**జూలూరుపాడు, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**
శుక్రవారం తెల్లవారు జామున రెండు గంటలకు పడమటి నర్సాపురం గ్రామంలో కరెంట్ స్తంభానికి టీఎస్ 04యూబీ 9277 అనే నంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా ప్రజలకు హాని కలిగించే విధంగా నడుపుతూ కరెంట్ పోల్‌ను ఢీ కొట్టాడు. దీంతో కరెంట్ స్తంభం పూర్తిగా ధ్వంసమైంది. నర్సాపురం గ్రామానికి చెందిన లైన్‌మెన్ రజనీకాంత్ ఏఈ సతీష్‌కు ఫిర్యాదు చేశాడు. వెంటనే ఏఈ అక్కడికి చేరుకొని పరిశీలించి జూలూరుపాడు ఎస్సై పోటు గణేష్‌కు ఫిర్యాదు చేశారు.

# ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు

**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 9**

మండల తెరాస కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం తెరాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చి నేతలు స్వీట్లను పంపిణీ చేసారు. మండల తెరాస అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్నలు మాటాల్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశంలోనే ఉన్నతస్తానం పొందిన



తెలంగాణ రాష్ట్రం నేడు బిఆర ఎస్ పార్టీగా అవతరించటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రైతుబంధు, దళితబంధు వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టి, మిగతా రాష్ట్రాలకు తెరాస ప్రభుత్వం మార్గదర్శ కంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, మండల తెరాస యూత్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, బిసి సెల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్, ఎస్‌సి సెల్ ఉపాధ్య క్షులు తిప్పారపు నాగేంద్ర బాబు, యూత్ మండ ల ప్రధాన కార్యదర్శి బానోతు కోటి, ఉపా ధ్యక్షులు గుగులోతు హారు, గ్రామశాఖ అధ్యక్షులు జాల సాంబ, వాంకుడోతు సక్రు, నాయ కులు భూక్యా మాన్‌సింగ్, గుంపిడి నాగేశ్వరరావు, ఇంచార్జి తొగర శ్రీను

# దళారులను నమ్మి మోసపోవద్దు : ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:**

నిరుద్యోగుల అమాయకత్వాన్ని అవకాశంగా మార్చుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది వ్యక్తుల మోసాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో విడుదల చేస్తున్న నోటిఫికేషన్ల ఆధారంగా కొంత మంది వ్యక్తులు మాయమాటలు చెప్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను తప్పుదోవ పట్టించి, వారి వద్ద నుంచి భారీ మొత్తంలో నగదును వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కష్టపడి చదువుకొని నోటిఫికేషన్ల నియమావలి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అలాంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి



కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు.

## పగిడేరులో టీఆర్ఎస్ ఎస్సీసెల్ నాయకుల పర్యటన

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:**

మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలోగల దళిత వాడలో టీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు నైనారపు నాగేశ్వరరావు, బోయిళ్ల రమణయ్యలు శుక్రవారం పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీని వేసినట్లు వారు తెలిపారు.

## ఈ నెల 11న ఉచిత వైద్య శిబిరం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్9:**

ఈనెల 11న మణుగూరు కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి(పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖిమ్స్ హాస్పటల్ భద్రాచలం వారి సహాకారంతో ఉచిత వైద్య శిభరం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిభిరంలో గుండె, నరాలు, ఎముకలు, స్త్రీల వైద్యనిపులతో పాటు జనరల్‌మెడిషన్, చర్మ వ్యాధుల వైద్యలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## యూనివర్సిటీ స్థాయి పోటీలకు వివేకవర్ధని విద్యార్థులు




**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**

ఖమ్మంలో గురువారం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ యువజన ఉత్సవ పోటీల్లో రెండు జిల్లాల డిగ్రీ విద్యార్థులు 11 విభాగాల్లో పాల్గొన్నారు. క్లాసికల్ రౌండ్ విభాగంలో వివేకదర్శని డిగ్రీ కాలేజీ విద్యార్థిని నిహారిక మొదటి బహుమతి సాధించింది. ఇందులో భాగంగా 14వ తేదీన వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేష్, ఏవో ప్రవీణ్, వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గిఫ్టులు పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో శుక్రవారం రోజున సీఈఆర్ క్లబ్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శనిగరపు కుమార్, గుబ్బల భాస్కర్, హమీద్, ప్రదీప్, చంద్రయ్య, వెజ్జాల శ్రీను, లెనిన్‌బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దంతేలబోరలో సోనియమ్మ జన్మదిన వేడుకలు



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 9 - ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రధాత, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియగాంధీ 76వ జన్మదిన వేడుకలను దంతెలబోర గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కేవలం సోనియామ్మదని కొనియాడారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది సోనియమ్మకు పుట్టినరోజు కానుకగా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జర్పుల హనుమంతు, శ్రీను యాదవ్, అశోక్, మల్లన్న, గిరిప్రసాద్, భావ్‌సింగ్, లాల్‌సింగ్, వంశీ, భిక్కులాల్, విజయ్, రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

**కామేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం వాడి వేడిగా సాగింది. ఎంపీపీ బానోతు సునీతరాందాస్‌నాయక్ అధ్యక్షతన ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, తహాశీల్దార్ కోటా రవికుమార్‌లు సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీఈవ, ఎంపీడీవో, జడ్పీటీసీలు ప్రభుత్వ శాఖల పనితీరుకు సమీక్షించారు. మద్యం అధికా ధరలను, బెల్ట్ షాపులను నియంత్రించాలని , దాడులను మరీంత వేగవంతం చేయాలని ఎక్సైజ్ ఎస్సైని కోరారు. ధరల నియంత్రణలో, దాడలు నిర్వహణలో ఎక్సైజ్ శాఖాధికారుల అలసత్వాన్ని ప్రశ్నించారు. బ్యాంక్ అధికారులు స్వయం సహాయక సంఘాల మహిళలు చేసుకున్న పొదుపు సొమ్మును, రుణాలలో బ్యాంక్ అధికారులు కోతలు విధిస్తుండటం, పొదుపు సొమ్ముకు తగిన విధంగా తిరిగి వారిఇక రుణాలను అందించకపోవడంపై ధ్వజమెతానతరు. ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అభివృద్ధికి సహకరించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. ప్రధానంగా జడ్పీటీసీ వెంకటప్రవీణకుమార్‌నాయక్, లాల్యాతండా సర్పంచ్ మాలోత్ రామచంద్రనాయక్, తాళ్ళ గూడెం ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు ఎంపీపీ బానోత్ సునీత, సర్పంచ్‌లు అజ్మీర రాందాసునాయక్, ఎంపీటీసీ గుగులోత్ గబ్రునాయక్ జాయ్‌లూసీ సమాధానాలను ఇచ్చారు. ఇటు ప్రతిపక్షం, అటు అదికార పక్షం ప్రజా ప్రతినిదులు సభలో ప్రశ్నలను సందించుకుంటూ ఉండగా ఎంపీపీ, ఎంపీడీవోలు జోక్యం చేసుకొని ఇరుపక్షాలకు సమధానాలు ఇచ్చి నచ్చజెప్పి సభను నడిపించారు. ఈ సమావేశంలో ఏవో బి తారాదేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏపీఎం కట్ట సురేంద్రబాబు, మిషన్ భగీరథ ఏఈలు ఎం చిరంజీవి, బి సతీష్, వర్క్ ఇన్సిపెక్టర్ అంజం రాజు, ట్రాన్స్‌కో ఏఈఎన్ శ్రీనివాసులు, పశువైద్యాధికారి గోపికృష్ణ, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, డా॥ వి స్రవంతి, పాల్గొన్నారు.




## వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం



**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 9**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆయుష్మాన్ భారత్ పిఎంజెవై కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందికి మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు అవగాహన కలిప్ంచారు. ప్రదానంగా మొబైల్ యాప్‌లో రిజిస్ట్రేషన్, ఆయుష్మాన్ భారత్ కార్డుల గురించి వివరించారు. యాప్‌కు సంబందించి ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి అవగాహన తీసుకుని సంబందిత వివరాలను ఎప్పటికపుడు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, సూపర్వైజర్లు సూర్యం, సుదారాణి, జ్యోతిలక్ష్మీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీలలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 9**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలు ఖమ్మంలో నిర్వహించగా కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల మీటకోటి సింహాచలం తెలిపారు. కారేపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి పెయింటింగ్‌పోటీలలో ఎస్ జీష్ణ రెండో స్తానం సాదించారన్నారు. అదేవిదంగా విద్యార్థులు ఉపన్యాసం, వ్యాసరచన, వకృత ం, ముగ్గుల పోటీలు, పాటలలో పాల్గొని ప్రశంసాపత్రాలు తీసుకోవడంతోపాటు మంచి ప్రతిభను కనబరిచినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లిక, దుర్గా ప్రసాద్, పార్దసారధి, వనిత, లక్ష్మీనారాయణ, యాకయ్య, బాబూరావు, రాంబాబు, విజయేందర్, కవిత, యాకూబ్‌పాషా, కిష్టవేణి, రజని, సిబ్బంది పద్మావతి, నరసింహారావు,వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఖాసీం, ఖాదర్‌ఆలీ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల నిత్యాన్నదానానికి బియ్యం వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 9**

సింగరేణి మండలం బాగ్యనగర్ తండా బొడ్రాసు కుంట ఆంజనేయస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి మండల తెరాస నేతలు తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్, బూక్యా రాంకిషోర్, కత్తి స్వామి, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె గౌస్‌పాషా, యూత్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు హారులు బియ్యం,నగదును వితరణగా శుక్రవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిఇసి వాంకుడోతు జగన్, బాగ్యనగర్ తండా సర్పంచ ఇస్లావత్ సుజాత బన్సీలాల , ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీ నందరాజ్, తొడిదెల గూడెం సర్పంచ్ బానోతు కుమార , వాంకుడోతు సక్రు,నాగేంద్రబాబు, స్వాములు భూక్యా కిషన్, గుగులోతు కుమార్, నగేష్, హాథీరాం, రవి, రాజు,నగేష్, స్వాములు బానోతు శ్రీను, స్వామి పాల్గొన్నారు.

# చెరుకుపల్లి గ్రామంలో పోడు భూముల సర్వేలో అవకతవకలు

*- 30 ఏళ్ళుగా సాగులో ఉన్నా సర్వే చేయని ఫారెస్ట్ అధికారులు..- వెంటనే సర్వే చేసి పేదలకు పోడుపై హక్కులు కల్పించాలి*

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**



*కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను సైతం ఫారెస్ట్ అధికారులు సర్వే చేయకుండా గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి భూములను వెంటనే సర్వే చేసి, గిరిజనులకు వెంటనే హక్కులు కల్పించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలకు పైగా చెరుకుపల్లి తుమ్మలనగర్, తురకలగూడెం గ్రామాలకు చెందిన గిరిజనులు పోడు కొట్టి సాగుచేసుకుంటున్న భూములను ఫారెస్ట్ అధికారులు అక్రమంగా భయపెట్టి, ఆక్రమించి ఈనాడు వాటిని సర్వే చేయకుండా పోడు సాగుదారులను గ్రూప్ ఫోటోలు తీసి, పై అధికారులకు సైతం, పక్కదారి పట్టించే పద్దతుల్లో గిరిజనులను మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని గిరిజనులు పోడు కొట్టి సాగుచేసుకుంటున్న భూములను సర్వే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఫారెస్ట్ అధికారులు సర్వే చేయమని చెప్పినా, ఎమ్మెల్యే మాటలు సైతం పెడచెవిన పెట్టి, ఫారెస్ట్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, గిరిజనులపైన, గిరిజనుల కోసం పోరాడుతున్న నాయకుల పైన అక్రమంగా కేసులు పెట్టి జైల్లోకి పంపుతున్నారని, ఇలాంటి దుర్మార్గమైనటువంటి పద్ధతులు విడనాడి ఇప్పటికైనా గిరిజనులు పోడు సాగుచేసుకున్న భూములు వెంటనే సర్వే చేసి వారికి పట్టాలు పంపిణీ చేయాలని, లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, ఏఐటియూసి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దామాల దయాకర్, రాజమ్మ, తాటి నేలమ్మ, పద్మ, గడ్డం తిరుపతమ్మ, భద్రమ్మ, పడకం భద్రమ్మ, తాటి నాగలక్ష్మి, తాటి సీతమ్మ, తాటి రాములమ్మ, గడ్డం శ్రీదేవి, తాటి వెంకన్న, రాములమ్మ, రజని, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నుండి మెరిసిన ఆణిముత్యం

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 9*

తల్లాడ సిపిఎం కార్యాలయంలో ఇటీవల మెడిసిన్ సీటు సంపాదించిన కంటే రవికుమార్ అతని తండ్రి వెంకటేశ్వర్లును శాలువా కప్పి సిపిఎం నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లడుతూ పేద విద్యార్థులకు చదువుకోవటం కోసం ప్రభుత్వం ప్రోత్సహించాలని వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించాలని, పేద కుటుంబాల్లో ఉన్న విద్యార్థులు రవికుమార్‌ను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించి మండల ప్రతిష్ట పెంచాలని అన్నారు. ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న కంటే రవికుమార్ తండ్రి వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ వర్కర్‌గా తలి్ల నాగలక్ష్మీ వ్యవసాయ కూలిగా జీవనం కొనసాగిస్తున్నారు. కుమారుడికి మెడిసన్ సీట్ రావడం పట్ల వారు



సంతోషం వ్యక్తం చేసు_న్నారు. రవికుమార్‌ని అభినందించిన వారిలో శీలం సత్యనారాయణ రెడ్డి సేలం పకీరమ్మ, షేక్ మస్తాన్, చల్లా నాగశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 200 మెట్రిక్ టన్నుల గోదాం, అగ్రి అవుట్లెడ్ ప్రారంభం

*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో రేజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా 200 మెట్రిక్ టన్నుల గోదాం మరియు అగ్రి అవుట్లెడ్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎరువుల నిల్వచేసుకునేందుకు సౌకర్యంతో పాటు అగ్రి అవుట్లెడ్‌ల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి లాభాలు చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, సీఈఓ జగన్మోహన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి,, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు

వల్లభనేని పవణ్, సొసైటీ అధ్యక్షులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి, గండ్ర సోమిరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ నాయకులు చింతల సురేందర్‌రెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గ్రామ టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గుర్రాల సురేష్ తదితరులున్నారు.

# సమాజ సేవే నవచైతన్య లక్ష్యం



*సత్తుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*

సమాజ సేవ చేయడమే వన చైతన్య లక్ష్యమని డాక్టర్ శివ కృష్ణ అన్నారు. శుక్రవారం నవచైతన్య స్వచ్ఛంధ స్థానిక వెంగళరావు నగర్‌లో నిరుపేద కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. చలితీవ్రత ఎక్కువుగా ఉన్నందున నిరుపేద కుటుంబాలలోని వృద్ధులు, చిన్న పిల్లలు రాత్రి వేళల్లో బయట తిరగొద్దన్నారు. శ్వాశకోస వ్యాధులు, అలర్జీలు ఉన్నవారు సాధమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంధ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్‌లు మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నిరుపేద కుటుంబాలకు నియోజకవర్గ వ్యాప్తంగా రగ్గులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాదె నాగు, చల్లారి కృష్ణయ్య, బొల్లి సురేష్, మాదిరాజు పుల్లారావు, గుడిపూడి సుధీర్, పాలకొల్లు శ్రీనివా సరావు, రాగం శ్రీను, మోరంపూడి జగదీష్,, కార్తీక్, నవీన్, నరసింహారావు పాల్గొన్నారు.

### నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ,ఎంఎల్సీలు

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 9*



బిల్లుపాడుకు చెందిన పులబాల కృష్ణార్జునరావు కుమారుడు రాజేష్ సుశ్మలను ఎంఎల్సి తాతా మధుసూధన్, ఆయన సతీమణి భవానీ నూతన వదూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

**ఎంఎల్ఏ సండ్ర ఆశీర్వాదం:** మండల పరిధిలోని అన్నారుగూడెంలో టిడిపి నాయకులు ఎల్లంకి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహం అన్నారుగూడెంలో జరిగింది. నూతన వధూవరులను ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర వాసిరెడి రామనాదం, టిడిపి జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు నాయకులు ఆశీర్వదించారు.






### జర్నలిస్టులకు “పోలీస్ - ప్రెస్” స్టిక్కర్లు పంపిణి



*పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

స్థానిక వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో పెనుబల్లి మండలంలో పనిచేసే పలువురు జర్నలిస్టులకు సీఐ హనూక్, ఎస్సై సూరజ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం “పోలీస్ – ప్రెస్” స్టిక్కర్లను పంపిణీ చేశారు. సీఐ హనూక్ మాట్లాడుతూ విలేకర్ల ముసుగులో కొందరు అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, నకిలీ విలేకర్లను అరికట్టేందుకు “పోలీస్ – ప్రెస్” స్టిక్కర్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్య క్షులు నల్లమల అరుణ్ ప్రతాప్, క్లబ్‌బాధ్యులువంగా సత్యనారాయణ, రామిశెట్టి రమేష్, టి. జనార్ధన్, కిరణ్‌కుమార్, బాజి, మీరా, కృష్ణ పాల్గొన్నారు.

### పెనుబల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



*పెనుబల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మార్చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీయం. బంజర్ రింగ్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. టీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి, భారతదేశం నలుమూలలా పార్టీ విస్తృతపరచటం గొప్ప హర్షించదగిన విషయం అని, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు చీకటి రామారావు, నాగదాసు, మందడపు అశోక్‌కుమార్, గువ్వల వెంకటరెడ్డి, కోమటి వెంకటేశ్వరరావు, ఆచంటి శ్రీనివాసరావు, కొత్తగుండ్ల అప్పారావు, కోమటి ప్రసాద్, గౌస్‌పాషా, తావూ నాయక్ పాల్గొన్నారు.

ఫొటో నెం. 0201 కల్లూరు : అవగాహన సదసులో మాట్లాడుతున్న సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు యు. నరసింహారావు

### ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన సదస్సు

*కల్లూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త*



ఎరువులు, పురుగు మందుల డీలర్లకు శుక్రవారం కల్లూరులోని రైతు వేదికలో సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు యు. నరసింహారావు మాట్లాడుతూ ఈ కైవైసీకి డీలర్లు సహకరించాలని, యాసంగి కాలంలో ఎరువులు, పురుగు మందుల అమ్మకం, కొనుగోలు విషయంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి రశీదులు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నిల్వ ఉన్న మందులు, ఎరువులు సూచిక బోర్డులో రైతులకు తెలపాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు నిల్వ వివరాలు వ్యవసాయ అధికారికి పంపించాలని, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఈ కేవైసి, పిఎం కిసాన్, రికార్డులు నిర్వహణ, మందులు ఆన్‌లైన్ విధి విధానం, ఈ సీజన్లో అవసరమైన సలహాలు, సూచనలను డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి రూప, దీపిక, పవన్, డీలర్లు పసుమర్తి రామకృష్ణారావుతో పాటు 40 మంది డీలర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 9*

తల్లాడ విద్యుత సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇఇ రాజేష్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిదిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని

# ఘనంగా బిఆర్ఎస్ ఆనందోత్సవ సంబరాలు





*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
టిఆర్ఎస్ పార్టీ పేరును బిఆర్ఎస్ పార్టీగా అవతరించిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు పార్టీ శ్రేణులు ఆనందోత్స వాలతో సంబరాలు జరుపుకుని బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జా రమ్య, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేలు, బచ్చలకూరి శ్రీనివాసరావు, మాదాసు ఆదాం, పగిడికత్తుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*
తిరుమలాయపాలెంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. వీరన్న మాట్లాడుతూ... సుదీర్ఘకాలం పాటు టీఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు ఏసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు ఏసి భారతదేశంలో తెలంగాన రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశానికి ఆదర్శమని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను ఎన్నో కష్టనష్టాలను పెడుతుందని, దీనికోసం దేశవ్యాప్తంగా బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తిరుమలాయపాలెం మండల ప్రజల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ డైరెక్టర్ తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ చామకూరి రాజు, తాతా రవీందర్, వంచర్ల సత్యనారాయణరెడ్డి, కొప్పుల శ్రీనివాస్ కొలిచలం వెంకటేవ్వర్లు కొమ్ము వీరబాబు, పోలేపొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ, వినయ్‌కుమార్, పరికపల్లి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ పచ్చిపాల మలుసూర్ చామకూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినోత్స వంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నందు కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ˇ పిఎస్సార్ సెంటర్ నందు బర్ _డేకేక్‌ను కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు కట్ చేసి అందరికి పంచారు. తర్వాత



సోనియాగాంధీ చిత్రటంకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసారు. అనంతరం ప్రభుత్వ హస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, వడ్డె జగన్, సైదిరెడ్డి, కట్టెకోల నాగేశ్వరరావు, జిల్లపల్లి నాగేశ్వరరావు, చిట్యాల రమేష్, అప్పారావు, మాగం సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, పగిడిమర్రి అజయ్, సురేందర్, భూచక్రవర్తి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులకి ఎమ్మార్పీ కే మద్యం ఇవ్వాలి

*ముదిగొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*
జిల్లాలోని అనినన వైన్ షాపులలో ఎమ్మార్పీకే మద్యం అమ్మాల్సి ఉండగా వైన్‌షాప్ నిర్వహితులు బెల్ట్ షాపులకు ఒకనక క్వాటర్‌కి ఎమ్మార్పీ మీద రూ. 20లు చొప్పున ఆధారంగా వసూలు చేస్తుండగా బెల్ట్ షాప్ వారు మరో రూ. 20లు అదనంగా వసూలు చేస్తున్నారు. తద్వారా మద్యం సేవించే వారు దగ్గర నుండి ఒక కోటర్ ఎమ్మార్పీ మీద రూ. 40లు అదనంగా వసూలు చేస్తున్నారు.

తద్వారా మద్య అమ్మకాలు గణనీయంగా పడిపోవడంతో ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ యజమానులకు ఎమ్మార్పీకే మద్యం అమ్మకాలు చేపట్టాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని ఆదేశించడంతో చేసేది ఏమీ లేక వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు కూడా గత 3రోజుల నుంచి ఎమ్మార్పీకే మద్యం ఇస్తున్నారు. దీంతో మద్యం ప్రియుల్లో కొంత సంతోషం నిండగా మరోవైపు ఈ ఎమ్మార్పీ ధరల మీద బెల్ట్ షాపులకు ఎన్ని రోజులు మద్యం ఇస్తారో చూస్తామంటూ మరికొందరు హేళనగా మాట్లాడుకుంటున్నారు. ఏది ఏమైన ప్రస్తుతం అయితే వైన్‌షాప్ దగ్గర నుండి బెల్ట్ షాపులకు కూడా మద్యం ఎమ్మార్పీ ధరలకు ఇవ్వడం పట్ల మందుబాబులు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగ వైన్ షాపుల వారు బెల్ట్ షాపులకు ఎమ్మార్పీకి మద్యం ఇస్తున్న బెల్ట్ షాపుల దగ్గర మాత్రం ధర ఏ మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల పైన కూడా దృష్టి సారించాల్సి న అవసరం ఎంతైనా ఉందని మందుబాబులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*ముదిగొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*
ముదిగొండ గ్రామ విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ముదిగొండ సబ్ స్టేషన్‌లో 2వ శనివారం కావున లైన్స్ మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున ముదిగొండ పారిశ్రామిక, గృహ అవసరాలను కరెంటు ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ముదిగొండ మండల విద్యుత్ శాఖాధికారి తెలిపారు.

## అశ్వితకి యలగొండ స్వామి ఆర్థిక సహాయం



*ముదిగొండ,డిసెంబర్ 9, ప్రభాతవార్త :*
అమ్మపేట గ్రామానికి చెందిన ఊటుకూరు అశ్విత దీవల జరిగిన మెడికల్ కౌన్సిలింగ్‌లో మోహినబాదులోని భాస్కర్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటును దర్కించుకుంది. యూనివర్సిటీ ఫీజు, హాస్టల్ ఫీజు చెల్లించే ఆర్దిక స్థోమత తమ కుటుంబానికి లేనందున సీటును కూడా కోల్పోయే స్దితిలో అశ్వితకు సొసైటీ చైర్మన్ తుఫాకుల యర్రగొండ ఎమి రూ. 15వేలు ఆర్దిక సహాయాన్ని అందజేశారు. అశ్విత్‌కు ప్రతి సంవత్స రం రూ. 15వేలు అందజేస్తానని తెలిపారు. అశ్విత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సొసైటీ చైర్మన్ యల్లగొండ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసీఈవో వెంకటరత్నం, బంక గురవయ్య ు పాల్గొన్నారు.

## పిండిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి శనివారం ఉదయం 8:30గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈబి రవికుమార్ తెలిపారు. పిండిప్రోలు, ఎదులచెరువు, కేశవాపురం, తేట్టెలపాడు, బిసురాజుపల్లితండా, బాలాజీనగర్‌తండా, పాపాయిగూడెం గ్రామాలకు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.




## రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు బండి నాగలింగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం తహసీల్దార్ దార ప్రసాదును మండల బిజిపి, కిసాన్‌మోర్చా నాయకులు వినతిపత్రం అందచేసారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు హామీ ఇచ్చిన రూ.లక్ష వ్యవసాయ రుణమాఫీని వెంటనే వడ్డీతో సహ చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజన అమలు చేయాలని, ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలలో నెలకొన్న అవకతవకలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని, రైతులు ఎదుర్కొంటున్న ధరణీ పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలనిడిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బి ఎస్‌కే.షరీఫుద్దీన్, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు బండి నాగలింగేశ్వరరావు, దుర్గారావు, మన్నె రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వం పధకాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వజ్జా రమ్య వెల్లడించారు. ప్రపంచ దివ్యాంగుల వారోత్స వాలను పురస్కరించుకుని దివ్యాంగుల జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారంఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంల్లో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, దివ్యాంగుల జేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య, దివ్యాంగుల జేఏసి నాయకులు సైదులు, చిర్రా బిక్షం, రామకృష్ణ, నాగేశ్వరరావు, జానయ్య, రమాదేవి, వీరన్న పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖఎస్టీ ఎంప్లాయిస్‌నూతన కార్యవర్గం

*నేలకొండపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:*
విద్యుత్‌శాఖ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాజేశ్వరపురం సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అజ్మీర బాలాజీఏకగ్రీవంగా ఎన్నికైనారు. విద్యుత్‌శాఖ స్టేట్ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్‌బాడీ మీటింగ్ గురువారం ఖమ్మంలో జరిగింది. అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా ఖమ్మంఏడిఇ, ఎస్‌పిఎం అజ్మీర రాందాస్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ఏఇ సునావత్ చంద్రకళ, కార్యదర్శిగా ఖమ్మం టౌన్ లైన్ ఇన్స్‌పెక్టర్ బానోత్ ఉపేందర్, కోశాధికారిగా కారేపల్లి ఏఇ భూక్య విజయ్‌కుమార్, మహిళా రిప్రజెంటేటివ్‌గా ఏఇ అజ్మీర ఇందిర, సహాయ కార్యదర్శిగా బోడమంగ్యాజీనాయక్,ఆర్గనైజింగ్‌సెక్రటరీగా హనుమంతరావు, జాయింట్

# తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ

## -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

<u>భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:</u>

ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శాసనసభ్యులు పొదెం వీరయ్య సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ఎంతోమంది అమరులు, విద్యార్థులు ఆత్మబలిధానాలను చూసి చల్లించిన సోనియగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అలాంటి సోనియగాంధీకు తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉందని, అలాంటి జన్మదిన వేడుకలకు నా చేతుల మీదుగా జరపడం నా అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, ఎక్స్ గంధ్రాలయ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, ఎంఎ జలీల్, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, రాసామాల రాము, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యాదారి ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఒంపోలు దేవకీ, పందాల సరిత, కుమారి, ఎంఆర్‌పిఎస్ నాయకులు అలవాల రాజ పాల్గొన్నారు.

# వడ్డీలు చెల్లించలేక రోడ్లపై తిరగలేని పరిస్థితులు

## -దుమ్ముగూడెం సర్పంచ్‌ల ఆవేదన

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>

పల్లెలే దేశప్రగతికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని నానుడికి వ్యతిరేకంగా ప్రస్తుత ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరు అత్యంత దయనీయంగా ఉందని దుమ్ముగూడెం మండల సర్పంచ్‌లు ఆరోపించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీపీ రేసులక్ష్మిలకు శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. ప్రస్తుతం గ్రామపంచాయతీలలో నిధులు లేక గ్రామాలు అభివృద్ధి పథకంలో నడిచే పరిస్థితి లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక ఉన్నతాధికారుల ఆదేశాలతో అప్పులు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలలో అమలు చేస్తున్న తరుణంలో సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని వారు



ఆరోపించారు. రాజకీయంగాఎదగాలనుకునే ప్రతి వ్యక్తి మొట్టమొదటి అడుగు సర్పంచ్ నుండి ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ ప్రజలకు సేవ చేస్తూ, ఎంపీ తదితర పదవులను అధిరోహించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో సర్పంచ్‌లు ఒత్తిడికి లోనయ్యి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వారు ఆరోపించారు. తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక బయట తిరిగే పరిస్థితి లేదని, ప్రతి నెల ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్ ఖర్చు, కరెంటు బిల్లులు, సిబ్బంది వేతనాలు, పంచాయతీ మెంటినెన్స్‌కు నిధులు సకాలంలో రాకపోవడంతో అప్పులు తీసుకువచ్చి మెయింటెన్స్ చేస్తున్నామని, ప్రస్తుత పరిస్థితులలో సర్పంచ్‌ల పరిస్థితి ధీనాతిధీనంగా మారిందని వారు ఆవేదన చెందారు. ఇలాగే కొనసాగితే గ్రామాల అభివృద్ధి వెనుకబడి ఈ ప్రభావం దేశఅభివృద్ధిపై పడుతుందని, భారతదేశం అభివృద్ధి చెందుతుందనే నాయకుల ఊదరకొట్టు ప్రసంగాలే తప్ప గ్రౌండ్ లెవెల్‌లో గ్రామాలలో అభివృద్ధి పంచాయతీ నిధుల కొరతతో వెనుకబడి పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దుమ్ముగూడెం మండల గ్రామపంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# హ్యుమన్స్‌డే సందర్భంగా బాలికలకు చిత్రలేఖనం పోటీలు

## -న్యాయమూర్తి నీలిమ ఆధ్వర్యంలో

## చట్టాలపై అవగాహన సదస్సు

<u>భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :</u>

డిసెంబర్ 10 హుమాన్స్ డే సందరన్బంగా స్థానిక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.నీలిమ చీఫ్ గెస్ట్‌గా వ్యవహరిస్తూ స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నందు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ప్రథమంగా అమ్మాయిలు చట్టాలు, హక్కుల గురించి తెలుసుకుని భవితరాలను తీర్చిదిద్దే విధంగా ఎదగాలని అన్నారు. విద్యార్థుల ప్రశ్నలను నివృత్తి చేస్తూ ప్రసంగించారు. అనంతరం విద్యార్థునిలకి లీగల్ అవైర్నెస్ వ్యాసరచన పోటీలలో నిర్వహించి ప్రతిభ చూపిన 11 మంది బాలికలకు అప్రిషియేషన్ సర్టిఫికెట్స్, మెమోంటోలను




ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ ఎస్.దుర్గభాయ్, లీగల్ఎయిడ్ సోషల్ వర్కర్ తిరుమలరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లాయర్ ఎంవీ.రమణ, జైలు క్లినిక్ లాయర్స్ టి.లలిత, సంధ్య, పట్టణ సీఐ నాగరాజురెడ్డి, ఎంఈఓ సమ్మయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యయులు సఖి, సైకో కౌన్సిలింగ్ మెంబర్ రూప తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

<u>భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :</u>



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555